www.peoplesnews.in

# హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 96 గురువారం, ఆగస్టు 20, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## ప్రతి రైతుకు సకాలంలో రుణాలు అందాలి

● బ్యాంకులే రైతుల వద్దకు వెళ్లగలగాలి ● వారి ఆదాయం పెంచడంలో భాగస్వామ్యం కావాలి ● బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటి సిఎం భట్టి సూచన



**హైదరాబాద్,ఆగస్టు 19 :** అర్హత ఉన్న ప్రతి రైతుకూ సకాలంలో రుణాలు అందేలా బ్యాంకులే రైతుల వద్దకు వెళ్లాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బ్యాంకర్లకు సూచించారు. రుణాలు ఇవ్వడమే కాకుండా రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు. స్టేట్ లెవల్ బ్యాంకర్స్ సమావేశంలో ఈ మేరకు కీలక సూచనలు చేశారు. వ్యవసాయ రంగానికి 2026 జూన్ వరకూ రూ.52,337 కోట్ల రుణాలు అందించినట్లు తెలిపారు. డెయిరీ, మత్స్య, ఉద్యాన, పామాయిల్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు మరింతగా రుణాలు పెంచాలని ఆదేశించారు. రుణం చెల్లించలేని రైతుల ఆదాయం ఎందుకు తగ్గిందో విశ్లేషించి, సమస్యలకు పరిష్కారాలు చూపాలని బ్యాంకర్లకు సూచించారు. ఓ÷ూఓఇలకు రుణం మంజూరు చేయడమే కాకుండా సకాలంలో నిధులు అందించడం ముఖ్యమని అన్నారు. కింద రూ.4,463 కోట్ల విలువైన

మిగతా2లో...



## ఉచిత పథకాల పేరుతో ప్రజాధనం వృధా

భూసేకరణలో బాధితులను పట్టించుకోరా..?

కళ్యాణలక్ష్మి విచారణపై హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు

**హైదరాబాద్,ఆగస్టు 19 :** ఉచిత పథకాలు, ప్రజాధనం వినియోగంపై తెలంగాణ హైకోర్టులో బుధవారం కీలక చర్చ జరిగింది. చర్చ సందర్భంగా తెలం గాణ ప్రభుత్వం తీసుకొచ్చిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. చట్టబద్ధత లేని పథకాలకు ప్రజాధనం వృథా చేస్తే ఎలా అని హైకోర్టు ప్రశ్నించింది. ప్రభుత్వ రంగ సంస్థలను

మిగతా2లో...



## లోక్‌సభ సీట్లు యధాతథంగా కొనసాగించాలి

అందులోనే మహిళా రిజర్వేషన్ల అమలు

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ డిమాండ్

**న్యూఢిల్లీ,ఆగస్టు 19 :** లోక్‌సభ స్థానాల పునర్విభజనను కాంగ్రెస్ పార్టీ మరోసారి వ్యతిరేకించింది. ప్రస్తుతమున్న 543 స్థానాలనే కొనసాగించాలని, వీటిలోనే మహిళా రిజర్వేషన్లు కల్పించాలని పేర్కొంది. పార్లమెంటు సమావేశాల్లో పేపర్ లీక్ అంశంపై కేంద్ర ప్రభుత్వం వెనకడుగు వేసిందని, ఈ విషయంలో ప్రతిపక్షాలు విజయం సాధించినట్లు భావిస్తున్నామని తెలిపింది. నీట్ వ్యవహారంతోపాటు రామమందిర

మిగతా2లో...

## సంస్థాగత బలోపేతం, సమిష్టి నాయకత్వం




- ప్రజలతో మమేకమే లక్ష్యంగా పీఏసీ సమావేశం

**నిజామాబాద్, ఆగస్టు 19 :** జిల్లా కేంద్రంలోని దుబ్బలో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కాంగ్రెస్ పీఏసీ సమావేశం జరిగింది. సమావేశానికి మంత్రి సీతక్క, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

మిగతా2లో...

## కోవిడ్ విస్తరణ అమెరికా పాపమే!

● కోవిడ్ రికార్డుల దాపరికం నిజమేనని ఒప్పుకోలు ● నవంబర్ 12న శిక్ష ఖరారు చేయనున్న కోర్టు ● ప్రపంచవ్యాప్త తప్పిదాన్ని చైనాపైకి నెట్టే ప్రయత్నంవెల్లడవుతున్న వాస్తవాలు..అమెరికా ఫెడరల్ కోర్టులో నేరాన్ని అంగీకరించిన ఫౌచీ సలహాదారు డేవిడ్ మోరెన్స్



**గ్రీన్‌బెల్ట్ (మేరీల్యాండ్),ఆగస్టు 19 :** కోవిడ్ మహమ్మారి చైనా లేబొరేటరీస్ నుంచి ప్రపంచంలోకి విస్తరించిందని అమెరికా చేసిన ప్రచారం అవాస్తవమని తేలిపోయింది. తాను చేసిన తప్పుల్ని చైనా మీదకు నెట్టి, ఆ దేశాన్ని అభాసుపాలు చేయాలనే ప్రయత్నాల గుట్టురట్టు అయ్యింది. కోవిడ్ సమయంలో అంతటి దుష్ప్రచారం తమ దేశంపై జరుగుతున్నా, చైనా భవిష్యత్ కార్యాచరణపై దృష్టి పెట్టిందే తప్ప, ఏనాడు ఏ దేశాన్ని నిందించలేదు. దీనితో భారతదేశంలో కూడా చైనా లేబరేటరీల నుంచే కోవిడ్ మహమ్మారి వచ్చిందనే ప్రచారాన్ని

మిగతా2లో...



2లో

## ఫోటో జర్నలిస్టుగా చంద్రబాబు

## 22/ఏ సమస్యకు ఫాస్ట్ ట్రాక్ పరిష్కారం

● ప్రతి కేసును వేగంగా పరిష్కరించాలి ● పరిస్థితిని పర్యవేక్షించిన మంత్రి పొంగులేటి ● అధికారులకు టెలికాన్ఫరెన్స్‌లో దిశానిర్దేశం



**హైదరాబాద్,ఆగస్టు 19 :** నిషేధిత జాబితాలో ఉన్న భూములకు సంబంధించి ప్రజల్లో నెలకొన్న గందరగోళానికి త్వరితగతిన తెరదించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫాస్ట్‌ట్రాక్ విధానంలో చర్యలు చేపట్టిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. 22/ఏ జాబితాలో భూమి ఉందనే ఒక్క కారణంతోనే రిజిస్ట్రేషన్ దరఖాస్తులను తిరస్కరించవద్దని, ప్రతి కేసును సమగ్రంగా పరిశీలించి అర్హులైన వారికి ఎలాంటి జాప్యం లేకుండా న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. బుధవారం ఖమ్మం జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి పొంగులేటి 22/ఏ అంశంపై ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లతో నిరంతరం సంప్రదింపులు జరిపారు. మంత్రి ఆదేశాల మేరకు కలెక్టర్లు సబ్ రిజిస్ట్రార్లతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించడంతో పాటు క్షేత్రస్థాయిలో పరిస్థితిని పర్యవేక్షించారు. అనంతరం అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ. 22/ఏ జాబితాలో భూమి ఉందనే కారణంతో మాత్రమే రిజిస్ట్రేషన్‌ను నిలిపివేయడం లేదా తిరస్కరించడం చేయవద్దని ప్రతి కేసును సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. సంబంధిత భూమి 22/ఏ నిషేధిత జాబితాలోకి ఎందుకు వచ్చింది? అందుకు సంబంధించిన రికార్డులు ఏమి చెబుతున్నాయి? ప్రస్తుతం భూమి వాస్తవ పరిస్థితి ఏమిటి? హక్కుదారుడి వద్ద ఉన్న

మిగతా2లో...

## అర్హులు ఓటరు జాబితాలో.. అనర్హులు జాబితా బయట

- ఎన్నికల సంఘం సీఈవో సుదర్శన్ రెడ్డి స్పష్టం



2లో

## పార్టీ లైన్ దాటిన కొండా సుస్మిత

సిఎం రేవంత్ ప్రతిష్ట దెబ్బతీసేలా వ్యాఖ్యలు

సీరియస్‌గా తీసుకున్న తెలంగాణ కాంగ్రెస్ కమిటీ




2లో

## ప్రశ్నిస్తే..అరెస్టులా?

● మాజీ మంత్రులు హరీశ్‌రావు, తలసాని హౌస్ అరెస్ట్

● నివాసాల వద్ద భారీగా మోహరించిన పోలీసులు



**హైదరాబాద్,ఆగస్టు 19 :** ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం దారుణమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదారబాద్ సనత్‌నగర్ టిమ్స్ ఆస్పత్రి సందర్శనకు బీఆర్ఎస్ పిలుపునిచ్చిన నేపథ్యంలో మాజీ మంత్రులు హరీశ్‌రావు, తలసానిని పోలీసు లు హౌస్ అరెస్టు చేశారు. కోకాపేట్‌లోని హరీశ్‌రావు నివాసం వద్ద నార్సింగి ఏసీపీ ఆధ్వర్యంలో పోలీసులు మోహరించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ... ప్రశ్నిస్తే అరెస్టు చేయడం దారుణమన్నారు.

కోకాపేటలోని హరీశ్‌రావు నివాసానికి నార్సింగ్ పోలీసులు వెళ్లి, వారిని బయటికి వెళ్లకుండా ముందుగానే హౌస్ అరెస్ట్ చేశారు. అరెస్ట్ విషయాన్ని తెలుసుకున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

మిగతా2లో...

# 22/ఎ సమస్యకు ఫాస్ట్ ట్రాక్ పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

పత్రాలు ఏమిటి?
గతంలో జరిగిన రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ రికార్డుల్లోని వివరాలు ఏమిటి? వంటి అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

రిజిస్ట్రేషన్‌కు అవకాశం లేని వాటికి రిజిస్ట్రేషన్ ఎందుకు సాధ్యం కాదో దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలియజేయాలని, నిబంధనల ప్రకారం ముందుగా చెల్లించిన రిజిస్ట్రేషన్ ఫీజును తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

22/ఎభూముల విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలకు, ఆందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ప్రజల హక్కులను కాపాడుతూనే ప్రభుత్వ భూములను కూడా పరిరక్షిస్తూ, ప్రతి కేసును చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

22/ఎ సమస్యను ఫాస్ట్‌ట్రాక్ విధానంలో పరిష్కరిస్తున్న ప్రభుత్వ చర్యలకు ప్రత్యక్షంగా లబ్ధి పొందిన కొందరు తమ అనుభవాన్ని వెల్లడించారు.

# ప్రశ్నిస్తే..అరెస్టులా?

(మొదటి పేజీ తరువాయి)

అక్కడికి చేరుకుని అరెస్టులకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులకు ఆస్పత్రి సందర్శనకు వెళ్లకుండా ఎలాంటి అనుమతి లేదని చెప్పడం సరికాదన్నారు. ఆస్పత్రుల్లోని డొల్లతనం, ప్రభుత్వ వైఫల్యాలు బయటపడతా యనే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అరెస్టులకు పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వంలో హౌస్ అరెస్ట్ చేయడం దుర్మార్గమన్నారు. ఎన్ని అరెస్టులు చేసినా ప్రజా సమస్యలపై నిరంతరం బీఆర్ఎస్ తరపున పోరాటం చేస్తామన్నారు.

**ఎమ్మెల్యే తలసాని హౌజ్ అరెస్ట్**

సనత్‌నగర్ టిమ్స్ ఆస్పత్రిని సందర్శించేందుకు వెళ్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఆయనతో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలను కూడా పోలీసులు నిర్బంధించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఒకవైపు ప్రజా ప్రభుత్వం అని ప్రచారం చేసుకుంటూ మరోవైపు అక్రమ నిర్బంధాలు, తప్పుడు కేసులతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని విమర్శించారు. ప్రతిపక్ష నాయకులు ఆస్పత్రిని సందర్శించకుండా అడ్డుకోవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఆస్పత్రి సందర్శనకు వెళ్తామంటే ప్రభుత్వానికి ఎందుకంత భయమని నిలదీశారు. అక్రమ నిర్బంధాలతో ప్రతిపక్షాల గొంతు నొక్కాలనే ప్రభుత్వ వైఖరిని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఇలాంటి చర్యలకు త్వరలోనే ప్రజలు సరైన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

# అర్హులు ఓటరు జాబితాలో..అనర్హులు జాబితా బయట

**హైదరాబాద్,ఆగస్టు 19 :** అర్హులైన ఓటరు మిగలకూడదు.. అనర్హుడు ఓటరు జాబితాలో చేరకూడదని ఉన్నతాధికారులకు తెలంగాణ ఎన్నికల సంఘం సీఈవో సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఎన్నిక సంఘం కార్యాలయంలో ఎస్ఐఆర్ సర్-2026పై ఆయన కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓలు, ఈఆర్ఓలతో సీఈవో సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాల వారీగా యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని వారిని ఆదేశించారు.

అనామలీస్, నో- మ్యాపింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు.

క్లకెయిమ్స్, అభ్యంతరాలను సకాలంలో పరిష్కరించాలని సూచించారు. ఓటర్లకు నోటీసులు జారీ చేసి విచారణలు చేపట్టాలని తెలిపారు. జాబితాలోని కేసులను క్షుణ్ణంగా పరిశీలించాలని వారికి వివరించారు.

ఫారం 6, 6ం, 7, 8పై కెయిమ్స్, అభ్యంతరాల పరిష్కారం చేయ్యాలన్నారు. ఓటర్లకు నోటీసుల వివరాలు బీఎల్‌వోలు స్పష్టంగా చెప్పాల్సి ఉంటుందని పేర్కొన్నారు. నో- మ్యాపింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని వారికి సీఈవో సుదర్శన్ రెడ్డి వివరించారు.

# నీట్ ప్రశ్నపత్రం లీకేజ్ వ్యవహారం

## - సంస్కరణలపై సుప్రీంలో విచారణ



**న్యూఢిల్లీ,ఆగస్టు 19 :** నీట్ ప్రశ్నపత్రం లీకేజ్ వ్యవహారం, జాతీయ పరీక్షల సంస్థలో సంస్కరణలకు సంబంధించిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. పరీక్షల నిర్వహణలో శాశ్వత, సమగ్ర సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరాన్ని కోర్టు స్పష్టం చేసింది. పరీక్షల నిర్వహణకు పటిష్ఠ వ్యవస్థ అవసరమని అభిప్రాయపడింది. ఎన్‌టీఏలో చేపట్టిన సంస్థాగత సంస్కరణలు, ప్రశ్నపత్రాల భద్రత, పరీక్షల పారదర్శకత, సైబర్ భద్రత తదితర అంశాలపై పూర్తి వివరాలను అఫిడవిట్‌లో పొందుపరచాలని సుప్రీంకోర్టు కోరింది. కేవలం తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ అలోక్ ఆరాధే ధర్మాసనం ఈ వ్యవహారాన్ని విచారిస్తోంది. ఎన్‌టీఏలో సంస్కరణలను తాము పర్యవేక్షిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. పరీక్షల నిర్వహణలో పదేపదే తలెత్తుతున్న సమస్యలకు తాత్కాలిక పరిష్కారాలు కాకుండా వ్యవస్థాగత మార్పులు అవసరమని పేర్కొంది. ఎన్టీఏను సంస్థాగతంగా బలోపేతం చేయాలని, నీట్ పరీక్షల భద్రతకు శాశ్వత కమిటీ అవసరమని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. విద్యార్థుల భవిష్యత్తు, విశ్వసనీయత కోసం ఎన్టీఏలో నిర్మాణాత్మక మార్పులు చేయాలని సూచించింది. నీట్-2026 ప్రశ్నపత్రం లీక్ నేపథ్యంలో పరీక్ష రద్దు చేయాల్సి రావడం, విద్యార్థులు ఎదుర్కొన్న ఇబ్బందుల తర్వాత ఎన్టీఏ పనితీరుపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో భవిష్యత్తు లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎన్టీఏలో శాశ్వత సంస్కరణలు అమలు చేయడంపై సుప్రీంకోర్టు దృష్టి సారించింది.

# టేబుల్‌పై డీఎంకె అవినీతి ఫైల్స్

**వాటిని అప్పడే తెరిచేలా చేయకండి**

**తమిళనాడు అసెంబ్లీలో సీఎం విజయ్ సంచలన వ్యాఖ్యలు**

**చెన్నై,ఆగస్టు 19 :** ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ తమిళనాడు అసెంబ్లీలో సంచలన వ్యాఖ్యలు చేశారు. గత డీఎంకే ప్రభుత్వంలో మూడు శాఖల్లో జరిగిన అవినీతికి సంబంధించిన వివరాలు తన దగ్గర ఉన్నాయన్నారు. డీఎంకే నేతల అవినీతికి సంబంధించిన రెండు ఫైల్స్ తన టేబుల్‌పైనే ఉన్నాయని.. సమయం వచ్చినప్పుడు ఆ ఫైల్స్ తెరుస్తానని స్పష్టం చేశారు. తనను బలవంతం చేసి.. వాటిని ఇప్పుడే తెరిచేలా చేయొద్దని డీఎంకే నేతలకు వార్నింగ్ ఇచ్చారు. డీఎంకే ప్రభుత్వ హయాంలో రోడ్ల నిర్మాణ పనుల్లో చోటుచేసుకున్న అవకతవకలపై బుధవారం తమిళనాడు అసెంబ్లీలో చర్చ జరిగింది. చర్చ సందర్భంగా అధికార టీవీకే, ప్రతిపక్ష డీఎంకే సభ్యుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి విజయ్ డీఎంకే పార్టీ సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. 'ప్రజలకు ఎప్పుడు.. ఏం చెప్పాలో నాకు తెలుసు. అందుకే ప్రజలు మాపై నమ్మకంతో ఈ స్థానంలో కూర్చోబెట్టారు. ఉప ఎన్నికల సమయంలో నేను మాట్లాడతాను. ప్రజలకు కొంత మంచి జరగనివ్వండి' అని అన్నారు.

# కోవిడ్ విస్తరణ అమెరికా పాపమే!

(మొదటి పేజీ తరువాయి)

మోడీ సర్కారు నిరోధించేచర్యలు చేపట్టలేదు. కాలం గిర్రున తిరిగి, నిజం నిలకడ మీద ప్రపంచానికి తెలిసి వస్తున్నది. అసలు కోవిడ్ వైరస్‌పై ప్రయోగాలు చేసింది అమెరికానే అనీ, ఆ దేశం దానికోసం నిధుల్ని కూడా సమకూర్చిందని ఆ ఆపరేషన్‌లో భాగస్వాములు అయిన మాజీ అధికారులు ఇప్పుడు స్పష్టంచేస్తున్నారు. దీనిపై అమెరికాలో నమోదైన కేసుల్లో ఇప్పటికే పలువురు అరెస్టు అయ్యారు. కరోనా పరిశోధనలకు అమెరికా నిధులు సమకూర్చిం దని ఆ దేశ మాజీ అధికారి అంగీకరించారు. మాజీ అధ్యక్షుడు జో బైడెన్ ప్రధాన వైద్య సలహాదారు డాక్టర్ ఆంథోనీ ఫౌచీ వద్ద సలహాదారుగా పని చేసిన డేవిడ్ మోరెన్స్ ఈ విషయాన్ని బహిరంగంగా వెల్లడించారు.కొవిడ్ వైరస్‌పై పరిశోధనలకు వెచ్చించిన నిధుల రికార్డులు, ఇతర పత్రాలను అధికారిక సిస్టమ్‌లో కాకుండా, చట్టాల నుంచి తప్పించుకోవడానికి వ్యక్తిగత ఇ-మెయిల్స్‌లో దాచినట్లు పేర్కొన్నారు. కొవిడ్ పరిశోధన గ్రాంట్లకు సంబంధించి ఏప్రిల్ 2020 నుంచి ఏజెన్సీకి అందిన ప్రజా రికార్డుల అభ్యర్థనలను అడ్డుకున్నట్లు డేవిడ్ మోరెన్స్‌పై ఆరోపణలు ఉన్నాయి. దీనిపై అధికారులు ఆయనను విచారించగా.. తన తప్పును అంగీకరించారు. కోవిడ్ మహమ్మారి మొదలైన సమయంలో ఆంథోనీ ఫౌచీ 'నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అలర్జీ అండ్ ఇన్ఫెక్షియస్ డిసీజెస్' (ఎన్ఐఏఐడీ) అధిపతిగా ఉండగా, తాను సహాయకుడిగా ఉన్నానని ఫెడరల్ కోర్టులో జరిగిన విచారణ సందర్భంగా మోరెన్స్ పేర్కొన్నారు. వుహాన్ ల్యాబ్ నుంచి కొవిడ్-19 ఉద్భవించిందన్న ఆరోపణల నేపథ్యంలో.. గబ్బిలాల్లోని కరోనా వైరస్‌లపై చేస్తున్న పరిశోధన గ్రాంటును నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ రద్దు చేయాలని నిర్ణయించుకుంది.అయితే, ఆ గ్రాంటును పునరుద్ధరించడానికి ల్యాబ్ నుంచి కొవిడ్ లీక్ అయిందన్న విషయాన్ని తప్పుడు కథనంగా చూపేలా సాయం చేస్తానని మోరెన్స్ చైనాలోని యాజమాన్యానికి హామీ ఇచ్చారని ప్రాసిక్యూటర్లు తెలిపారు. అందులో భాగంగానే కరోనా సహజసిద్ధంగా, జంతువుల నుంచే వ్యాప్తి చెందిందనే వాదనను బలంగా ప్రచారం చేయించారన్నారు. ఈ విషయం బయటకు రాకుండా ఉండేందుకు వారు ప్రభుత్వ ఇ-మెయిల్ ఖాతాకు బదులుగా మోరెన్స్ వ్యక్తిగత ఖాతాను ఉపయోగించి ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపినట్లు గుర్తించామన్నారు. దీంతో ఈ విషయంపై ఆంథోనీ ఫౌచీని కూడా విచారించే అవకాశం ఉంది. కరోనాపై ప్రమాదకర పరిశోధనల కోసం చైనాలోని వుహాన్ ప్రయోగశాలకు అమెరికా నుంచి నిధులు అందాయని, ఆ వైరస్ పుట్టుకపై వాస్తవాలను అగ్రరాజ్య ఉన్నతస్థాయి వ్యక్తులు తొక్కిపెట్టారని జూన్‌లో అమెరికా మాజీ డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ తులసీ గబ్బార్డ్ వెల్లడించారు. ఈ మొత్తం కుట్ర వెనుక ఉన్న వ్యక్తి.. అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్‌కు ప్రధాన వైద్య సలహాదారుగా పనిచేసిన ఆంథోనీ ఫౌచీ అని పేర్కొన్నారు. త్వరలో ఫౌచీని కూడా విచారించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తుంది. ఈ కేసు విచారణలో కోవిడ్ మూలాల రికార్డులు దాచేందుకు కుట్ర పన్నినట్టు డేవిడ్ మోరెన్స్ చెప్పడం వల్ల ఇప్పుడు అంతర్జాతీయస్థాయిలో దీనిపై చర్చకు ప్రాధాన్యత ఏర్పడింది. అమెరికా అసలు రంగు బయటపడుతున్నదని పలు దేశాల్లో ప్రజల నుంచి నిరసనలు వ్యక్తం అవుతున్నాయి.

# లోక్‌సభ సీట్లు యధాతథంగా కొనసాగించాలి

(మొదటి పేజీ తరువాయి)

విరాళాల్లో చోటుచేసుకున్న అక్రమాలపై దేశవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పోరాటానికి పిలుపునిచ్చింది. ఈ మేరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో తీసుకున్న నిర్ణయాలను సీనియర్ నేతలు కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్‌లు మీడియాకు వెల్లడించారు.

అరుణాలచల్ ప్రదేశ్‌లో చైనా ఆక్రమణలపై కేంద్రం సమాధానం చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. విదేశీ విధానంపైనా విమర్శలు గుప్పించింది. అనేక అంశాల్లో కేంద్రం వైఫల్యం చెందిందని ఆరోపించిన కాంగ్రెస్.. విద్యార్థులు, యువతతో రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న 'ఛాత్రోంకి గూంజ్' కార్యక్రమాన్ని మరింత విస్తరించాలని సీడబ్ల్యూసీ నిర్ణయించింది. దేశవ్యాప్తంగా 800 నగరాలు, పట్టణాల్లో వీటిని నిర్వహించాలని, కొన్ని చోట్ల రాహుల్ పాల్గొంటారని పేర్కొంది.

# ఫోటో జర్నలిస్టుగా చంద్రబాబు

**అమరావతి,ఆగస్టు 19 :**

వరల్డ్ ఫొటోగ్రఫీ డే సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫొటో జర్నలిస్ట్‌గా మారారు. ఫొటో జర్నలిస్ట్‌లు అందరిని కలిపి సీఎం గ్రూప్ ఫొటో తీశారు. కెమెరా తీసుకుని తానే ఫొటో తీస్తానని చెప్పారు. వరల్డ్ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా అసెంబ్లీ ప్రాంగణంలో ముఖ్యమంత్రి చంద్రబాబును ఫొటో జర్నలిస్ట్‌లు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఫొటో జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు. చరిత్రను నమోదు చేస్తూ.. జ్ఞాపకాలను పదిలపరుస్తున్న ఫొటోగ్రాఫర్లకు సీఎం అభినందనలు తెలిపారు. మానవ అనుభవాలను, అద్భుతమైన చిత్రాలుగా ఆవిష్కరిస్తున్న ఫొటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు చెప్పారు. మీడియా, ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్లను కలవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఫొటోగ్రాఫర్ల అంకితభావం, కళాత్మకత, నిరంతర కృషి అభినందనీయమని ప్రశంసించారు.

# సంస్థాగత బలోపేతం, సమిష్టి నాయకత్వం

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం, గ్రామస్థాయి నుంచి పార్టీ విస్తరణ, ప్రజా సమస్యలపై పోరాట కార్యాచరణ తదితర అంశాలపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పార్టీ బలోపేతానికి ప్రత్యేక కృషి చేస్తున్న డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ జిల్లాలో పార్టీని మరింత పటిష్టం చేసేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్ రావు, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్, నిజామాబాద్ కార్పొరేషన్ అర్బన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, కామారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, పీఏసీ సభ్యులు, డీసీసీ నాయకులు, మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతం, సమిష్టి నాయకత్వం, ప్రజలతో మమేకమే లక్ష్యంగా ఈ సమావేశం విజయవంతంగా ముగిసింది.

# ప్రతి రైతుకు సకాలంలో రుణాలు అందాలి

(మొదటి పేజీ తరువాయి)

16,265 ప్రతిపాదనలు ఆమోదించినట్లు వెల్లడించారు. రుణాల కోసం వ్యాపారులను పూచీకత్తు నిబంధనలతో ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు.

క్యూర్, ప్యూర్, రేర్‌కు అనుగుణంగా ప్రత్యేక బ్యాంకింగ్ వ్యూహాలను రూపొందించాలని భట్టి విక్రమార్క సూచించారు. తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా 'బ్యాంకింగ్ రోడ్‌మ్యాప్' సిద్ధం చేయాలని అన్నారు. 2034 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 1 ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యమని పేర్కొన్నారు. జనధన్ ఖాతాల్లో 19.13 లక్షల ఖాతాలు జీరో బ్యాలెన్స్‌లో ఉన్నాయని తెలిపారు. ప్రతి గ్రామానికీ బ్యాంకింగ్ సేవలు అందేలా బిజినెస్ కరస్పాండెంట్లను మరింత క్రియాశీలం చేయాలని ఆదేశించారు.

# ఉచిత పథకాల పేరుతో ప్రజాధనం వృధా

(మొదటి పేజీ తరువాయి)

లాభాల్లోకి తెచ్చి.. ఆ డబ్బును ఉచిత పథకాలకు ఖర్చు చేయొచ్చు కదా అని ధర్మాసనం అభిప్రాయ పడింది. భూసేకరణలో న్యాయం జరగక బాధితులు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని హైకోర్టు పేర్కొంది. భూ బాధితుల సమస్యలపై ప్రభుత్వం ఏం చేస్తుందో గురువారం చెప్పాలని ఆదేశించింది. తదుపరి విచారణను మరుసటి రోజుకు వాయిదా వేసింది. కాగా, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌పై ఉన్న స్టేను ఎత్తివేయాలని తెలంగాణ ప్రభుత్వం తరఫు న్యాయవాదులు హైకోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఈ రెండు పథకాల లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌పై ఉన్న స్టేను ఎత్తి వేయటంపై హైకోర్టు గురువారం నిర్ణయం తీసుకోనుంది.

# పార్టీ లైన్ దాటిన కొండా సుస్మిత

- సిఎం రేవంత్ ప్రతిష్ట దెబ్బతీసేలా వ్యాఖ్యలు
- సీరియస్‌గా తీసుకున్న తెలంగాణ కాంగ్రెస్ కమిటీ



**హైదరాబాద్,ఆగస్టు 19 :** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ కుమార్తె కొండా సుస్మిత వ్యవహారంపై తెలంగాణ పీసీసీ అగ్రహం వ్యక్తం చేసింది. సుస్మిత వ్యాఖ్యలపై ఆమె తల్లి కొండా సురేఖను వివరణ కోరాలని నిర్ణయించింది. మరోవైపు కొండ సుస్మితపై క్రమశిక్షణ కమిటీ ఇప్పటికే సీరియస్ అయిన సంగతి తెలిసిందే. ఆమెపై కఠిన చర్యలకు కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ సిద్ధమవుతోంది. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్ఠను దెబ్బతీసేలా సుస్మిత వ్యాఖ్యలు ఉన్నాయని ఆ కమిటీ చైర్మన్ మల్లు రవి తీవ్రంగా ఖండించారు. పార్టీకి సంబంధించిన లక్ష్మణ రేఖను ఎవరు అతిక్రమించినా చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలపై పూర్తి సమాచారాన్ని తెప్పించుకున్న తర్వాత ఆమెపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇంకో వైపు ఈ వ్యవహారంపై తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి నటరాజన్ ఆరా తీశారు. ఈ వ్యవహారంపై పూర్తి నివేదిక అందజేయాలని ఇప్పటికే టీపీసీసీ చీఫ్‌ను ఆమె కోరిన విషయం విదితమే. వరంగల్ జిల్లా గీసుకొండలో బుధవారం మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలను ఆమె అభిమానులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో పరకాల నుంచి తాను బరిలో దిగుతానని ప్రకటించారు. పార్టీ అధిష్ఠానం తనకు టికెట్ ఇవ్వకున్నా.. ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానని వెల్లడించారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డిపై కీలక వ్యాఖ్యలు చేశారు. సుస్మిత వ్యాఖ్యలు మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో ఆమె వ్యాఖ్యలపై పార్టీ సీరియస్ అయింది.

# కాళేశ్వరం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసిన కేసీఆర్.. పేదల సంక్షేమ పథకాలకు చట్టబద్ధత ఎందుకు కల్పించలేదు?

- కాళేశ్వరంపై ఉన్న శ్రద్ధ.. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌పై ఎందుకు లేదు?
- కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఎ. మదన్ మోహన్



**బాలానగర్ ఆగస్టు 20 ( పీపుల్స్ న్యూస్)** కాళేశ్వరం ప్రాజెక్టును తెలంగాణ ప్రజల భవిష్యత్తు కోసం కాకుండా కేసీఆర్ కుటుంబం, బీఆర్ఎస్ నాయకుల ప్రయోజనాల కోసం భారీ అప్పుల ప్రాజెక్టుగా మార్చారని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఎ. మదన్ మోహన్ విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి వేల కోట్ల రూపాయల రుణాలు సమీకరించడంలో అప్పటి కేసీఆర్ ప్రభుత్వం చూపిన శ్రద్ధ.. పేద కుటుంబాల్లోని ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్పించే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు చట్టబద్ధమైన రక్షణ కల్పించడంలో ఎందుకు చూపలేదని ఆయన ప్రశ్నించారు. కాళేశ్వరం పేరుతో వేల కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేసేందుకు, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి అప్పులు తీసుకునేందుకు నాటి ప్రభుత్వం ఎంతో ఉత్సాహం చూపిందని అన్నారు. అయితే పేద కుటుంబాలకు అండగా నిలిచే సంక్షేమ పథకాలకు శాశ్వత చట్టబద్ధత కల్పించాలన్న ఆలోచన మాత్రం చేయలేదని మండిపడ్డారు. "కాళేశ్వరం కోసం కార్పొరేషన్ గుర్తొచ్చింది.. పేదల కోసం అమలు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు చట్టబద్ధత కల్పించాలన్న సోయి ఎందుకు లేకుండా పోయిందని మదన్ మోహన్ నిలదీశారు. కేవలం ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా పథకాలను కొనసాగించడం కాకుండా, భవిష్యత్తు లో న్యాయపరమైన సమస్యలు తలెత్తకుండా అవసరమైన చట్ట పరమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కూడా అప్పటి ప్రభుత్వాని దేనని ఆయన అన్నారు. ఇప్పుడు ఈ పథకాలపై న్యాయపరమైన వివాదాలు తలెత్తడంతో పేద కుటుంబాలు ఆందోళన చెందాల్సిన పరిస్థితి రావడం నాటి ప్రభుత్వ దూరదృష్టి లేమికి నిదర్శనమని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ప్రజాధనం, అప్పులు, వడ్డీలు, ప్రాజెక్టు వ్యయం, నాణ్యత తదితర అంశాలపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నప్పటికీ, ప్రాజెక్టుకు ప్రత్యేక ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేయడంలో చూపిన చొరవను పేదల సంక్షేమ పథకాలకు చట్టబద్ధమైన భరోసా కల్పించడంలో చూపకపోవడం అప్పటి ప్రభుత్వ ప్రాధాన్యతలను స్పష్టంగా తెలియజేస్తోందని మదన్ మోహన్ అన్నారు. "పేదల ఆడబిడ్డల పెళ్లిళ్లకు అందించే ఆర్థిక సహాయం రాజకీయ పథకం కాదు.. అది పేద కుటుంబానికి ఒక భరోసా. అలాంటి పథకాలకు శాశ్వత చట్టపరమైన రక్షణ కల్పించి ఉంటే నేడు లబ్ధిదారులు న్యాయపరమైన అనిశ్చితిని ఎదుర్కొనే పరిస్థితి వచ్చేది కాదు" అని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లపాటు అధికారంలో ఉన్న సమయంలో కాళేశ్వరం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయడానికి సమయం, వ్యవస్థ, న్యాయపరమైన ప్రక్రియ అన్నీ అందుబాటులో ఉన్నాయని, అదే సమయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు చట్టబద్ధత కల్పించేందుకు ఎందుకు చర్యలు తీసుకోలేదో తెలంగాణ ప్రజలకు కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని కేవలం రాజకీయ ప్రచారంగా కాకుండా ప్రజల హక్కులు, భద్రత, భవిష్యత్తుతో ముడిపడిన అంశంగా చూస్తోందని మదన్ మోహన్ తెలిపారు. "కాళేశ్వరం కోసం కార్పొరేషన్.. పేదల కోసం ఎందుకు చట్టం లేదు?" ఈ ఒక్క ప్రశ్నకు కేసీఆర్, కేటీఆర్ తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలి అని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఎ. మదన్ మోహన్ డిమాండ్ చేశారు.

# రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలను విజయవంతం చేయాలి

-- కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ-బ్లాక్ అధ్యక్షుడు డాక్టర్ పటోళ్ల నాగిరెడ్డి పిలుపు



**బాలానగర్ ఆగస్టు 20 ( పీపుల్స్ న్యూస్)** భారతరత్న, మాజీ ప్రధానమంత్రి, దివంగత శ్రీ రాజీవ్ గాంధీ 82వ జయంతి సందర్భంగా ఆగస్టు 20, గురువారం నిర్వహించనున్న కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ-బ్లాక్ అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏ-బ్లాక్ పరిధిలోని అన్ని డివిజన్ల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా దేశ అభివృద్ధి, యువతకు ప్రాధాన్యత, సాంకేతిక రంగంలో భారతదేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు రాజీవ్ గాంధీ చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకోవాలని డాక్టర్ పి. నాగిరెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమష్టిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. "రాజీవ్ గాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని.. దేశ ప్రగతి కోసం ముందుకు సాగుదాం" అని డాక్టర్ పి. నాగిరెడ్డి పిలుపునిచ్చారు.

# రాష్ట్రపతి పోలీసు పతకానికి ఎంపికైన జోగుల నరసయ్యకు కాంగ్రెస్ నాయకుల అభినందనలు



**బాలానగర్ ఆగస్టు 20 ( పీపుల్స్ న్యూస్)** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సికింద్రాబాద్ జోన్ అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ జోగుల నరసయ్యకు ప్రతిష్టాత్మకమైన రాష్ట్రపతి పోలీసు పతకం ప్రకటించబడిన సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ సీనియర్ నాయకులు, శ్రీ ఉజ్జయిని మహంకాళి ఆలయ పాలకమండలి సభ్యులు బేగంపేట రమేష్, సుల్తాన్ బజార్ మాజీ కార్పొరేటర్ రామచందర్ రాజు, ప్రకాశ్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దర్గా కరుణాకర్ జోగుల నరసయ్యను ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు శాఖలో నిబద్ధతతో, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజా భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో అందించిన సేవలకు గుర్తింపుగా రాష్ట్రపతి పోలీసు పతకానికి ఎంపిక కావడం ఎంతో గర్వకారణమని నాయకులు పేర్కొన్నారు. ఈ పురస్కారం జోగుల నరసయ్య సేవలకు లభించిన గొప్ప గౌరవమని, ఆయన మరింత సమర్థవంతంగా ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, సాంబయ్య, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొని జోగుల నరసయ్యకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

# బి ఎస్ ఎన్ ఎల్ సిగ్నల్ సమస్యలపై తక్షణమే బిఎస్ఎన్ఎల్ అధికారులు స్పందించాలి



**(లక్ష్మీదేవి పేట )ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 20(పీపుల్స్ న్యూస్)** వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట గ్రామంలో గల ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ అయిన బి ఎస్ ఎన్ ఎల్ సేవలను వినియోగిస్తున్న లక్ష్మీదేవిపేట గ్రామప్రజలు తీవ్రమైన సిగ్నల్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. గత కొంతకాలంగా లక్ష్మీదేవిపేట ప్రాంతంలో సిగ్నల్ సరిగ్గా అందకపోవడంతో కాలింగ్, ఇంటర్నెట్ సేవల వినియోగంలో తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది.మారుమూల ప్రాంతాలకు సైతం కనెక్టివిటీ అందించాలన్న సదుద్దేశంతో అనేక మంది బి ఎస్ ఎన్ ఎల్ నెట్‌వర్క్‌పై ఆధారపడి ఉన్నారు. ముఖ్యంగా ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారస్తులు, రైతులు తమ రోజువారీ కార్యకలాపాలకు ఇంటర్నెట్, మొబైల్ సేవలపై ఆధారపడుతున్నారు. కానీ, తరచుగా కాల్ డ్రాప్స్ అవ్వడం, అసలు సిగ్నల్ లేకపోవడం, ఇంటర్నెట్ వేగం దారుణంగా పడిపోవడంతో గ్రామస్థులు తీవ్ర అసహనానికి గురవుతున్నారు.అత్యవసర సమయాల్లో లేదా వైద్య సాయం కోసం కూడా కనీసం ఫోన్ కాల్ చేసుకునే పరిస్థితి లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఆన్‌లైన్ విద్యను అభ్యసించే విద్యార్థులు, వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్న ఉద్యోగులు నెట్‌వర్క్ సమస్యల కారణంగా తీవ్రంగా నష్టపోతున్నారు.ప్రైవేట్ టెలికాం సంస్థల పోటీని తట్టుకుని నిలబడాల్సిన బి ఎస్ ఎన్ ఎల్ ఇలాంటి పేలవమైన సేవల వల్ల తమ వినియోగదారులను దూరం చేసుకునే ప్రమాదం ఉంది.కావున, సంబంధిత బి ఎస్ ఎన్ ఎల్ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి లక్ష్మీదేవిపేటలో సిగ్నల్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. అవసరమైన చోట కొత్త టవర్ల ఏర్పాటు లేదా ఉన్న టవర్ల సామర్థ్యాన్ని పెంపొందించడం ద్వారా నాణ్యమైన సేవలు అందించాలని డిమాండ్ చేస్తున్నాము.జారీ చేసిన వారులక్ష్మీదేవిపేట బి ఎస్ ఎన్ ఎల్ వినియోగదారులు గ్రామప్రజలు

# పోక్సో కేసులో నిందితుడికి రెండేళ్ల కఠిన కారాగార శిక్ష

- విధి నిర్వహణలో ఆదర్శంగా ఎస్ఐ తాజుద్దీన్
- ప్రశంసా పత్రం అందజేసిన ములుగు జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్ ఐపీఎస్





Kekan Sudhir Ramnath, IPS,
Superintendent of Police,
Mulugu District,
Telangana.

C. No. /SP-CAMP/MLG/2026 Dated: 19.08.2026

LETTER OF COMMENDATION

Sri. SK. TAJUDDIN, SUB-INSPECTOR OF POLICE at PASRA Police Station, Mulugu District, has consistently demonstrated exceptional punctuality, sincerity, and dedication in his duties. His exemplary performance in securing the conviction (02) years on 30.04.2026 in Cr. No. 14/2023 (POCSO Act) of PS VENKATAPUR has been performed outstanding, and his hard work and commitment to service are highly appreciated.

(Kekan Sudhir Ramnath, IPS,)
Superintendent of Police,
Mulugu District,
Telangana.

To,
Sri SK. Tajuddin,
Sub-Inspector of Police,
Pasra Police Station,
Mulugu District.

**గోవిందరావుపేట (పస్రా) ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 19( పీపుల్స్ న్యూస్)** ములుగు ఫాస్ట్‌ట్రాక్ ప్రత్యేక పోక్సో కోర్టులో పోక్సో కేసుకు సంబంధించి తీర్పు వెలువడింది. వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నంబర్ 14/2023 కేసులో నిందితుడికి కోర్టు రెండేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 4,200 జరిమానా విధించింది.పోలీసుల వివరాల ప్రకారం.. వెంకటాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఐ పి సి సెక్షన్లు 354-డి, 448, 290, 506తో పాటు పోక్సో చట్టంలోని సెక్షన్ 11(ఆర్) రెడ్ విత్ 12 కింద కేసు నమోదైంది. ఈ కేసుకు సంబంధించి ములుగు ప్రత్యేక పోక్సో కోర్టు, ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి శ్రీమతి ఎస్.వి.పి. సూర్యచంద్ర కళ తీర్పు వెలువరించారు.కేసులో నిందితుడైన కొండాపూర్ గ్రామానికి చెందిన ల్యాదల్ల రాజనీకాంత్ (20)కు కోర్టు నేరం రుజువైన నేపథ్యంలో శిక్ష విధించింది. కేసు విచారణ సందర్భంగా పోలీసుల తరఫున సమర్థవంతంగా వాదనలు వినిపించారు.ఈ కేసుకు సంబంధించి మొదటి దశలో హెడ్ కానిస్టేబుల్ ఏ. బాలయ్య (హెచ్ సి-393) ఎఫ్ఐఆర్ నమోదు చేయగా, అనంతరం ఎస్ఐ ఎస్‌కే తాజుద్దీన్ దర్యాప్తు నిర్వహించారు. కోర్టు మానిటరింగ్ అధికారిగా డీఎస్పీ శ్రీ కిషోర్ వ్యవహరించారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా డి. రామ్‌సింగ్ కేసును వాదించారు. సీడీఓగా వై. శ్రావంతి వ్యవహరించారు.

పోక్సో కేసుల్లో నేరస్తులకు శిక్ష పడేలా దర్యాప్తు, కోర్టు పర్యవేక్షణ, ప్రాసిక్యూషన్ సమన్వయంతో పనిచేస్తున్న పోలీసు అధికారులను ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

విధి నిర్వహణలో ఆదర్శంగా ఎస్ఐ తాజుద్దీన్ ప్రశంసా పత్రం అందజేసిన ములుగు జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్ ఐపీఎస్ విధి నిర్వహణలో నిబద్ధత, సమయపాలన, నిజాయితీ, అంకితభావంతో సేవలందిస్తున్న పసర పోలీస్‌స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) ఎస్.కె. తాజుద్దీన్‌ను ములుగు జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్, ఐపీఎస్ అభినందించారు. ఆయన సేవలను గుర్తిస్తూ ప్రత్యేకంగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు.వెంకటాపూర్ పోలీస్‌స్టేషన్ క్రైమ్ నంబర్ 14/2023లో నమోదైన పోక్సో కేసులో నిందితుడికి రెండేళ్ల శిక్ష పడేలా కేసు దర్యాప్తు, న్యాయస్థానంలో కేసు పురోగతి తదితర అంశాల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించినందుకు ఎస్ఐ తాజుద్దీన్ సేవలను ఎస్పీ ప్రశంసించారు. 30-04-2026న ఈ కేసులో శిక్ష ఖరారైనట్లు ప్రశంసా పత్రంలో పేర్కొన్నారు.పోలీస్ శాఖలో ప్రజలకు న్యాయం అందించడమే ప్రధాన లక్ష్యంగా అధికారులు, సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్ పేర్కొన్నారు. కేసుల దర్యాప్తులో నాణ్యత, న్యాయస్థానాల్లో సమర్థవంతమైన ప్రాసిక్యూషన్‌కు అవసరమైన సహకారం, బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేయడం పోలీసుల బాధ్యత అని తెలిపారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచే అధికారులు, సిబ్బందిని ప్రోత్సహించడం ద్వారా పోలీసు శాఖలో మరింత బాధ్యతాయుతమైన సేవా స్ఫూర్తి పెంపొందుతుందని అన్నారు.ప్రశంసా పత్రం అందుకున్న ఎస్ఐ తాజుద్దీన్ మాట్లాడుతూ, జిల్లా ఎస్పీ అందించిన ఈ గుర్తింపు తనకు మరింత ఉత్సాహాన్ని, బాధ్యతను పెంచిందన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు, చట్టాన్ని కాపాడుతూ బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలిపారు.విధి నిర్వహణలో క్రమశిక్షణ, అంకితభావం, నిబద్ధతతో ముందుకు సాగుతున్న ఎస్ఐ తాజుద్దీన్‌ను పోలీసు అధికారులు, సిబ్బంది అభినందించారు. పోలీసు శాఖలో ప్రజా సేవకు అంకితమై పనిచేస్తున్న అధికారులకు ఇలాంటి ప్రశంసలు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం ఏ ఎస్పి మనన్ బట్ ఐపీఎస్. ములుగు అడిషనల్ ఎస్పీ సదానందం. ములుగు డిఎస్పి రవీందర్. తదితరులు పాల్గొన్నారు.

# దళిత విలేఖరి పై దాడి చేసిన అగ్రవర్ణ వ్యక్తులను అరెస్టు చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటి

- సిపిఐ ఎంఎల్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్



**భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 19( పీపుల్స్ న్యూస్)** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వఆస్పత్రిలో చికిత్స పొందుతున్న దళిత విలేకరి ఆర్ బి. న్యూస్ ఛానల్ రిపోర్టర్ పుల్ల రవితేజను ఈరోజు పరామర్శించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ దాడి జరిగి నాలుగు రోజులు అవుతున్న ఇప్పటికి ఆ వ్యక్తులను అందరిని అదుపులోకి తీసుకోకుండా అరెస్టు చేయకపోవడంలో అంతర్యం ఏమిటి అని అడుగుతున్నాం లొకేషన్ ఆధారంగా స్పాట్ లో ఉన్న వ్యక్తులను అరెస్ట్ చేస్తామని చెప్పడం అసలైన ముద్దాయిని తప్పించడమే తప్ప మరొకటి కాదు తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తా ఉన్నాం అసలు నేను కొట్టలేదన్న వ్యక్తి సంప్రదింపులు ఎందుకు జరుపుతున్నారు నీకు నాలుగు లక్షల ఇస్తాము ఐదు లక్షలు ఇస్తాము భార్యకు ఉద్యోగం పెడతాము నన్ను తప్పించు నాకు అవకాశం కల్పించు అని మధ్యవర్తిత్వం ఎందుకు పంపుతున్నారు రవితేజతో ఇతర వ్యక్తులతో ఎందుకు మాట్లాడిస్తున్నారు ఆయన పలకరించగా ఈ విషయాలు అన్నింటిని మాతో చెప్పడం జరిగింది ప్రలోభాలు పెట్టి దళితుల ఆత్మ గౌరవాన్ని కించపరచలని చూస్తే దళితులంతా మేలుకొక తప్పదని తెలియజేస్తా ఉన్నాం ఇప్పటికైనా అగ్రవర్ణ వ్యక్తిని తక్షణమే అరెస్టు చేసి జైలుకు పంపించి న్యాయం చేయాలని కోరుతున్నాం ఈ జిల్లాలో ఏ దళిత విలేకరిపై దాడి జరగలేదు ఈ ఇలా దాడి చేయడం ఇది మొదటిసారి ఇట్లాంటి దాడులను చేయడం అనేది దుర్మార్గమైన చర్య అని భవిష్యత్తులో ఇట్లాంటి దాడులు చేయకుండా ఉండాలంటే దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తా ఉన్నాం దళిత మేధావులు యువకులు ఉద్యోగులు యువజన సంఘాలు అందరు ఆలోచించి పుల్ల రవితేజకు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా మద్దతు తెలియజేయాలని విజ్ఞప్తి చేస్తా ఉన్నాను

# కనకదుర్గమ్మ ఆలయంలో వైభవంగా 30వ వార్షికోత్సవ వేడుకలు

- భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.. అమ్మవారి శోభాయాత్రకు పోటెత్తిన భక్తజనం
- అన్నప్రసాద వితరణతో పాటు ఘనంగా పసుపు--బొట్టు కార్యక్రమం






**బాలానగర్ ఆగస్టు 20 ( పీపుల్స్ న్యూస్)** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని జవహర్ కాలనీలో కొలువుదీరిన శ్రీ కనకదుర్గాదేవి, శీతలాదేవి, కాళికాదేవి ఆలయ 30వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయంలో ఉదయం నుంచి రాత్రి వరకు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడంతో ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. వార్షికోత్సవ సందర్భంగా తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక అభిషేకం, దుర్గా హోమం, మూలమంత్ర హవనం, కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను అత్యంత నియమనిష్ఠలతో నిర్వహించారు. అమ్మవారికి విశేష పుష్పాలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో ఆలయం భక్తి శోభతో కళకళలాడింది. భక్తులకు అన్నప్రసాద వితరణ మధ్యాహ్నం ఆలయానికి విచ్చేసిన భక్తుల కోసం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

**-- వైభవంగా అమ్మవారి శోభాయాత్ర......**

సాయంత్రం ప్రత్యేక పూజల అనంతరం అమ్మవారి శోభాయాత్రను వైభవంగా నిర్వహించారు. మంగళవాయిద్యాలు, భక్తుల జయజయధ్వానాల మధ్య అమ్మవారి ఊరేగింపు సాగింది. శోభాయాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మహిళల కోసం ప్రత్యేక పసుపు--బొట్టు కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

**-- భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం**

ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. 30వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించడంతో భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

ఆలయ ప్రధాన అర్చకుల పర్యవేక్షణలో కార్యక్రమాలుఆలయ ప్రధాన అర్చకులు దోర్బల కాశీనాథ్ శర్మ పర్యవేక్షణలో అన్ని పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు, సభ్యులు, స్థానిక భక్తులు అందించిన సహాయ సహకారాలతో వార్షికోత్సవ కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి సంవత్సరం వార్షికోత్సవ వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని, ఆలయ అభివృద్ధికి భక్తులు అందిస్తున్న సహకారం మరువలేనిదని తెలిపారు. భక్తులందరికీ అమ్మవారి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు

# విమెన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన-- కమిషనర్ సుమతి.






**మల్కాజిగిరి కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో ఆగస్టు 19 (పీపుల్స్ న్యూస్)** మల్కాజిగిరి కమిషనర్ బి. సుమతి, బేగంపేట్ ఉమెన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి స్టేషన్ పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందితో మాట్లాడి విధుల నిర్వహణ, కేసుల దర్యాప్తు, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.
ప్రజలకు మరింత చేరువగా, స్పందించే విధంగా, వృత్తిపరమైన పోలీసింగ్ అందించాలని సిబ్బందికి సూచించారు. మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, ప్రజల సమస్యలను సానుభూతితో విని వేగంగా పరిష్కరించాలని కమిషనర్ సుమతి ఆదేశించారు.
"క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ.. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యం" అనే విధానంతో పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా కొనసాగించాలని ఆమె సూచించారు.

# ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపాలి.

- ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వారికే కేటాయించాలి.
- ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.



















**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 19( పీపుల్స్ న్యూస్)** ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని,ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వారికే కేటాయించాలనిరాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ ల ఆధ్వర్యంలో పోలీసు, రెవెన్యూ అధికారులు, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి, సంక్షేమ శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులతో అట్రాసిటీ కేసులలో పురోగతి, ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, వివిధ శాఖల ద్వారా షెడ్యూల్డు కులాలు, తెగల వారి కోసం వెచ్చిస్తున్న నిధుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలపై బాధితుల నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పెట్టకుండా చూడాలన్నారు. నిధులు దుర్వినియోగం అయితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. జనాభా ప్రాతిపదికన నిధులు ఖర్చు చేయాలని అధికారులకు హితవు పలికారు. దీర్ఘకాలికంగా పేరుకుపోయిన ఎస్సీ, ఎస్టీ భూముల సమస్యలను పరిష్కరించాలని ఆయన తెలిపారు. ఎస్సీ ఎస్టీల సమస్యల పట్ల మానవతా దృక్పథంతో పని చేయాలన్నారు. ప్రతి గ్రామంలో సివిల్ రైట్స్ డేను సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రతి నెల గ్రామ స్థాయిలో నిర్వహించే సివిల్ రైట్స్ డే కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమాలకు కేవలం కింది స్థాయి సిబ్బంది మాత్రమే హాజరుకాకుండా తహశీల్దార్లు, ఎస్ఐలు, సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు.గ్రామీణ ప్రజలకు ఎస్సీ, ఎస్టీల హక్కులు, చట్టపరమైన రక్షణలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అందుబాటులో ఉన్న ఫిర్యాదు పరిష్కార వ్యవస్థలపై అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామస్థాయిలోనే ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా సివిల్ రైట్స్ డే కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు.జిల్లాలోని సమస్యలను తెలుసుకునేందుకు వీలుగా మూడు మాసాలకు ఒకసారి డివిఎంసి సమావేశాలు నిర్వహించి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. మూఢ నమ్మకాలు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబంధించిన చట్టాలపై, అవి అందరికీ సమానమనే విషయాన్ని అవగాహన కలిగేలా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు సరైన న్యాయం జరిగేలా అంకిత భావంతో పని చేయాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు పక్కాగా జరిగేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు, స్వయం ఉపాధి కార్యక్రమాలలో కూడా వాటాలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీలకు లబ్ది చేకూరేలా చూడాలన్నారు. కార్పొరేషన్ల ద్వారా వచ్చే పథకాలు అర్హులైన పేదలకు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. పదోన్నతుల్లో ఎస్సీ, ఎస్టీలకు సరైన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని చైర్మన్ సూచించారు. ఎస్సీ, ఎస్టీలను వేధింపులకు గురి చేసే వారి పట్ల కమిషన్ కఠిన చర్యలు చేపడుతుందని అన్నారు. ఎస్సీ ఎస్టీల భూ సమస్యలకు సంబందించిన కేసులను పరిశీలించి సత్వర న్యాయం చేయాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ ల పై దాడులను అరికట్టడంలో పూర్తిగా సహకరించాలని, క్రైమ్ రేట్ తగ్గేలా , పేదలకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని లేని యెడల కమిషన్ చర్యలకు సిఫారసు చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ కుల సంఘాలు , సభ్యులు పలు సమస్యలపై కమిషన్ కి వివరించారు.ఎస్సి, ఎస్టీలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు నేరుగా అందేందుకు వివిధ సంఘాలు ప్రత్యేక కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులు రావడం, సమీక్ష జరపడం సంతోషంగా ఉందని, చైర్మన్ సూచనలు, సలహాలతో తాము ముందుకు వెళ్తామని తెలిపారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి పోలీసు శాఖ పరంగా అన్ని చర్యలు తీసుకుంటామని, కమీషన్ చైర్మన్ సూచించిన సలహాలు, సూచనలను తప్పక పాటిస్తామని తెలిపారు. అంతకుముందు ఐడీఓసీ కి చేరుకున్న కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ లు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. కమిషన్ చైర్మన్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు.ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు కుసురం నీలాదేవి, రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మి నారాయణ, ఏ ఎస్ పి ఏటూరు నాగారం మనన్ భట్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డి ఆర్ ఓ రవి కుమార్, ఎస్సి అభివృద్ధి అధికారి కొమురయ్య, అన్ని మండలాల తహశీల్దార్లు, ఎంపిడివోలు వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎస్సీ, ఎస్టీల అట్రాసిటీ కమిటీ సభ్యులు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జంక్షన్ నుంచి పరిష్కారం దిశగా.. ట్రాఫిక్‌పై సీపీ సుమతి సమీక్ష

**- సెయింట్ జాన్స్--రోటరీ జంక్షన్‌లో సీపీ బి. సుమతి, ఐపీఎస్ క్షేత్రస్థాయి పరిశీలన**





**మల్కాజిగిరి కమిషనరేట్: క్రైమ్ బ్యూరో ఆగస్టు 19 (పీపుల్స్ న్యూస్)** ట్రాఫిక్ సమస్యలకు క్షేత్రస్థాయిలో పరిష్కారాలు చూపించే దిశగా మల్కాజిగిరి సీపీ శ్రీమతి బి. సుమతి, ఐపీఎస్ కీలక చర్యలకు శ్రీకారం చుట్టారు. సెయింట్ జాన్స్--రోటరీ జంక్షన్‌ను జోనల్ కమిషనర్, ఎంఎంసీ, ట్రాఫిక్ డీసీపీ, లా అండ్ ఆర్డర్ అధికారులు కలిసి సీపీ సందర్శించారు.ఈ సందర్భంగా జంక్షన్‌లో ట్రాఫిక్ రద్దీ, వాహనాల రాకపోకలు, జంక్షన్ నిర్వహణపై అధికారులు సమగ్రంగా చర్చించారు. వాహనాల రాకపోకలు సాఫీగా సాగేందుకు, ట్రాఫిక్ ఇబ్బందులను తగ్గించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సీపీ అధికారులకు సూచనలు చేశారు.అనంతరం ఇస్కాన్ టెంపుల్ ఎదురుగా ఉన్న డివైడర్‌ను సీపీ పరిశీలించారు. అక్కడ ట్రాఫిక్ ప్రవాహాన్ని మరింత మెరుగుపరిచేందుకు అనువైన చర్యలను పరిశీలించారు.జంక్షన్ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి.. ట్రాఫిక్ సాఫీగా సాగేలా శాశ్వత పరిష్కారాలపై దృష్టి సారించడం సీపీ పర్యటనలో ప్రధానంగా నిలిచింది.

# సాఫీ రాకపోకలే లక్ష్యం.. నెరెడ్‌మెట్ ఎక్స్ రోడ్‌లో సీపీ క్షేత్రస్థాయి పరిశీలన

**రోడ్డు విస్తరణ పనులు, ట్రాఫిక్ సమస్యలపై అధికారులతో సమీక్షించిన సీపీ బి. సుమతి**



**మల్కాజిగిరి కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో ఆగస్టు 19 (పీపుల్స్ న్యూస్)** నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించి వాహనాల రాకపోకలను సాఫీగా మార్చే లక్ష్యంతో మల్కాజిగిరి సీపీ శ్రీమతి బి. సుమతి, ఐపీఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు.నెరెడ్‌మెట్ ఎక్స్ రోడ్‌ను సీపీ బి. సుమతి, జోనల్ కమిషనర్, ఎంఎంసీ, ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ విభాగాల అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కొనసాగుతున్న రోడ్డు విస్తరణ పనులను పరిశీలించడంతో పాటు, స్థానికంగా నెలకొన్న ట్రాఫిక్ సమస్యలపై అధికారులతో చర్చించారు.
వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడటం, ట్రాఫిక్ ప్రవాహాన్ని మెరుగుపరచడం, రోడ్డు విస్తరణ పనులను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లడంపై అధికారులకు తగిన సూచనలు చేశారు.క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి.. అధికారులతో సమన్వయంతో సత్వర పరిష్కారాలు చేపట్టడం ద్వారా నెరెడ్‌మెట్ ఎక్స్ రోడ్‌లో ట్రాఫిక్ రాకపోకలను మరింత సులభతరం చేయడమే లక్ష్యంగా సీపీ పరిశీలన సాగింది.

## పత్తి పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్ మండల ఏవో అఖిల రెడ్డి



**లింగంపల్లి:** మండల పరిధిలోని కుమార్ లింగంపల్లి గ్రామంలో బుధవారం రోజున పత్తి పంటలను జిల్లా వ్యవసాయ అధికారి (ణూూ) పరిశీలించారు. ఈ సందర్భంగా పత్తి రైతులతో మాట్లాడి పంట యాజమాన్య పద్ధతులు, ప్రస్తుత పంట పరిస్థితి, చీడపీడలు మరియు తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరంగా చర్చించారుపత్తి పంటలో చీడపీడలు, తెగుళ్లను ప్రారంభ దశలోనే గుర్తించి, వ్యవసాయ శాఖ సూచనల మేరకు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. అవసరానికి అనుగుణంగా పురుగుమందులు, నివారణ చర్యలను శాస్త్రీయ పద్ధతిలో చేపట్టాలని తెలిపారుఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సి. అఖిల రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి క్రాంతి కుమార్, పత్తి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అర్థిక సాయం అందజేసిన ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత



వలిగొండ ఆగస్టు 19
మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన దొడ్డి ఎంకమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. వారి యొక్కకుటుంబ సభ్యులకి ూజీ= ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో 5000 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు గ్రామ యువత పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా:



చిట్యాల, ఆగస్టు 19
చిట్యాల మండల గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు తీర్చాలంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను తక్షణమే అమలు అమలుచేసి కార్మిక హక్కులను కాపాడాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు. బుధవారం చిట్యాల మండల పరిషత్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ పంచాయతీ కార్మికుల ధర్నాలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఏళ్ల తరబడి గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని కోరారు. దీర్ఘకాలంగా సేవలందిస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులపై భారం పెంచుతున్న మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, అర్హులైన కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు, ఇంటి స్థలాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అంతకుముందు కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ఎంపీడీఓ జె. పాండు, ఎంపీఓ కోటేష్, సూపరింటెండెంట్ మనోహర్‌కు సీఐటీయూ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కమిటీ సభ్యురాలు మంకాల బాలమ్మ, జిల్లా కమిటీ సభ్యులు సిరిపంగి యాదయ్య, యూనియన్ మండల నాయకులు చిరుమర్తి బిక్షపతి, గుర్రం లింగస్వామి, అరూరి మల్లేష్, నర్సింహా, స్వరూప, సువర్ణ, నిర్మల, సుజాత, అండాలు, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు, బాలికలకు సురక్షిత వాతావరణం కల్పించడం అందరి బాధ్యత.

●జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు.

ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 19 (పీపుల్స్ న్యూస్)
మహిళలు, బాలికలకు సురక్షిత వాతావరణం కల్పించడం అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు.బుధవారం జిల్లా సమీకృత కార్యాలయశీలో జిల్లా నిర్భయ ఫండ్ కమిటి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిర్భయ ఫండ్ ద్వారా పైలట్ ప్రాజెక్ట్ గా "మహిళలు, బాలికల కోసం సమ్మిళిత నగరాలు" - ములుగు జిల్లాలో మహిళలు మరియు బాలికలు సురక్షితంగా, మరింత అనుకూలంగా జీవించడానికి, పని చేయడానికి, చదువుకోవడానికి, ప్రయాణించడానికి, రోజువారి కార్యక్రమాలు స్వేచ్ఛగా పాల్గొనడానికి వీలు కల్పించే మహిళా-స్నేహపూర్వక పట్టణ ప్రదేశాలను సృష్టించడం ఈ ప్రాజెక్ట్ లక్ష్యం అని అన్నారు.మహిళలు, బాలికలు భద్రత, రవాణా, ప్రజా ప్రదేశాలు, పారిశుద్ధ్యం, ఆరోగ్యం, విద్య, ఉపాధి, నిర్ణయాధికారం వంటి అంశాలకు సంబంధించి తరచుగా ఎదుర్కొనే సవాళ్లను ఈ ప్రాజెక్ట్ గుర్తిస్తుందని తెలిపారు.ములుగు జిల్లాలో మహిళలు బాలికలకు సురక్షితమైనటువంటి నగరాలుగా తీర్చిదిద్దడం



కొరకు సమన్వత సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని, మహిళల రక్షణకు ప్రాధాన్యత నిచ్చినటువంటి అంశాలను దాంట్లో రూపొందించాలని తెలపడం జరిగింది. ఈ పైలట్ చొరవ ద్వారా, స్థానిక సంఘాలు, ప్రభుత్వ సంస్థలు, పౌర సంఘాలు మరియు ఇతర వాటాదారులు కలిసి పని చేసి, మహిళలు మరియు బాలికలు ఎదుర్కొంటున్న అడ్డంకులను గుర్తించి, ఆచరణాత్మకంగా, స్థానికంగా సంబంధిత పరిష్కారాలను అభివృద్ధి చేస్తారని అన్నారు. ఈ ప్రాజెక్ట్ ప్రధానంగా ప్రజా మౌలిక సదుపాయాలు, భద్రతా యంత్రాంగాలు, అందుబాటు, అవగాహన, పట్టణ ప్రణాళిక మరియు పాలనలో మహిళల భాగస్వామ్యాన్ని మెరుగుపరచడం మొదలైన అంశాలు మహిళల నైపుణ్యాన్ని పెంచుతాయని అన్నారు. ఈ సందర్భంగా కమిటీ జిల్లాలోని మహిళలు బాలికల సురక్షిత అవసరాలను గుర్తించి వాటిపైన ప్రాణాలికలు ప్రతిపాదనలను తయారు చేయడం జరిగింది. ఇట్టి ప్రణాళికలు ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని ప్రభుత్వ అనుమతితో తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిటి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమలో జిల్లా సంక్షేమ అధికారి- ఈపీ. ప్రేమలత, కిషోర్ కుమార్ డిఎస్పి, తాకూర్ ఈశ్వర్ సింగ్- జిల్లా రవాణా అధికారి, సంపత్- మున్సిపల్ కమిషనర్ ములుగు, సూర్య కిరణ్- టూరిజం అసిస్టెంట్ మేనేజర్, రమాదేవి- డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్, లావణ్య- సెంటర్ అడ్మిన్ సఖి కేంద్రం, జె ఓంకార్- జిల్లా బాలల పరిరక్షణ అధికారి పాల్గొన్నారు.

# జిన్నారం సర్వే నంబర్--1 భూములపై రైతుల ఆందోళన.

●రిలే నిరాహార దీక్షకు సిద్ధమైన రైతులతో రెండు గంటల పాటు చర్చలు..

●రెండు రోజుల్లో సమాచారం ఇస్తామని తహసీల్దార్ హామీ.







జిన్నారం : ఆగస్టు 19 (పీపుల్స్ న్యూస్)
సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం జిన్నారం గ్రామంలోని సర్వే నంబర్--1లో ఉన్న సుమారు 421 ఎకరాల భూమి విషయంలో రైతుల ఆందోళన కొనసాగుతోంది. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు ఈరోజు జిన్నారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టేందుకు తరలివచ్చారు. ఈ విషయం తెలుసుకున్న జిన్నారం తహసీల్దార్, సీఐ, ఎస్ఐ, డిప్యూటీ తహసీల్దార్ తదితర అధికారులు రైతులతో సమావేశమై సుదీర్ఘంగా చర్చించారు. సుమారు రెండు గంటల పాటు జరిగిన చర్చల్లో రైతులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సర్వే నంబర్--1 భూములకు సంబంధించి రైతులకు ఎకరాకు 600 గజాల చొప్పున ఇవ్వాల్సిన అంశంపై రైతుల సమక్షంలో తహసీల్దార్ పైఅధికారులైన ఆర్డీవో, జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడినట్లు రైతులు తెలిపారు. ఈ అంశంపై రెండు రోజుల సమయం ఇవ్వాలని తహసీల్దార్ కోరినట్లు పేర్కొన్నారు. అనంతరం రైతులను తహసీల్దార్ కార్యాలయానికి పిలిపించి సర్వే నంబర్--1 భూముల విషయంలో రెండు రోజుల్లో స్పష్టమైన సమాచారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు రైతులు తెలిపారు. అధికారులకు, రైతులకు మధ్య మరోసారి తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేస్తామని కూడా తహసీల్దార్ చెప్పినట్లు వెల్లడించారు. హైకోర్టు ఉత్తర్వులపై రైతుల ఆందోళనహైకోర్టు స్టే ఉత్తర్వులు ఉన్నప్పటికీ ఎస్-2 ఇంజనీరింగ్ కంపెనీకి 36 ఎకరాలు, హెచ్ఎండీఏ లేఅవుట్‌కు 80 ఎకరాలు, టీజీఐసీకి 70 ఎకరాల భూమిని కేటాయించినట్లు రైతులు ఆరోపించారు. హైకోర్టు ఉత్తర్వులను అధికారులు ఉల్లంఘిస్తున్నారని వారు అధికారుల సమక్షంలో తమ అభ్యంతరాలను వ్యక్తం చేశారు. తమకు ఇవ్వాల్సిన 600 గజాల అంశంలో కోర్టులో ఉన్న కేసును ఉపసంహరించుకోవాలని కొంతమంది అధికారులు సూచిస్తున్నారని రైతులు ఆరోపించారు. ఈ విషయంలో కొంతమంది అధికారులు తమను తప్పుదోవ పట్టిస్తున్నారని తహసీల్దార్ సమక్షంలో రైతులు పేర్కొన్నారు. రెండు రోజుల్లో అధికారులు, రైతుల మధ్య సమావేశం నిర్వహించి సమస్యకు పరిష్కారం చూపాలని రైతులు కోరారు. అధికారుల నుంచి వచ్చే సమాచారం ఆధారంగా తదుపరి కార్యాచరణను నిర్ణయిస్తామని, అవసరమైతే తిరిగి రిలే నిరాహార దీక్షను కొనసాగిస్తామని రైతులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్వే నంబర్--1 రైతులు పుట్టి భాస్కర్, జి. శ్రీనివాస్ యాదవ్, బండి మహేందర్ గౌడ్, నరసింహులు, విట్టల్ రమేష్, జంగోని దుర్గయ్య, వడియపల్లి సుదర్శన్, మ్యాదరి నరసింహ, మోర సత్తమ్మ, కొరమైన పోచయ్య, తుర్రి అశోక్, నీలం వెంకటేష్, నీలం రాము, పుట్టి బిక్షపతి, పుట్టి రాజు, ఎందని నాగేష్, ఏర్పుల లక్ష్మి, కడన యాదమ్మ, వివిధ రైతులు, అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి: డీసీపీ రితిరాజ్ IPS








సైబరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో ఆగస్టు 19 (పీపుల్స్ న్యూస్)
కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ ×ూూ ఆధ్వర్యంలో అయ్యప్ప సొసైటీలో సైబర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ పోలీస్ ఆధ్వర్యంలో చేపట్టిన "సురక్షా కా తిరంగా – – టువార్డ్స్ ఏ సైబర్ ఇండిపెండెంట్ తెలంగాణ" నెలరోజుల సైబర్ అవగాహన కార్యక్రమంలో భాగంగా జరిగిన ఈ కార్యక్రమానికి సుమారు 800 మంది చిన్నారులు, యువతీ యువకులు హాజరయ్యారు.
ఈ సందర్భంగా డీసీపీ రితిరాజ్ మాట్లాడుతూ.. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల వినియోగంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాల ముప్పు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు పాటించడం అత్యంత అవసరమన్నారు.ూూ మోసాలు, ఫిషింగ్ లింకులు, నకిలీ పెట్టుబడులు, ఉద్యోగాల పేరుతో మోసాలు, వ్యక్తుల మాదిరిగా నటిస్తూ చేసే మోసాలు, ఇతర ఆన్‌లైన్ స్కామ్‌లకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అపరిచితులకు ూూలు, పాస్‌వర్డ్‌లు, బ్యాంకింగ్ వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వెల్లడించవద్దని, అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయవద్దని హెచ్చరించారు. యువత సైబర్ సేఫ్టీ అంబాసిడర్లుగా మారి తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, పరిసర ప్రాంతాల ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని డీసీపీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సుమారు 800 మంది చిన్నారులు, యువత ఉత్సాహంగా పాల్గొని సైబర్ భద్రతపై అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ మాదాపూర్ శ్రీధర్, మాదాపూర్ ఎస్‌హెచ్‌ఓ కె.వి. సుబ్బారావు, ఎస్ఐలు నరేష్, గిరీష్‌తో పాటు పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. సైబర్ నేరాల నివారణకు ప్రజల్లో నిరంతర అవగాహన, సమాజ భాగస్వామ్యం, ప్రతి ఒక్కరి బాధ్యతతో సైబర్ అవగాహన కలిగిన సురక్షిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యమని సైబరాబాద్ పోలీసులు స్పష్టం చేశారు.

# ఫోటోగ్రఫీ మధుర జ్ఞాపకాలను పదిలం చేస్తుంది

●లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని శతాబ్ది అధ్యక్షులు మాచిడి మహేందర్ గౌడ్






**రామగుండం ఎన్టీపీసీ,ఆగస్టు 19 (పీపుల్స్ న్యూస్)**
మన జీవితంలోని మధుర జ్ఞాపకాలను గుర్తు చేసేది ఫోటోగ్రఫీ అని, అద్భుతమైన వీడియోలను కళ్లముందు ఉంచేది వీడియోగ్రఫీ అని లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని శతాబ్ది అధ్యక్షులు మాచిడి మహేందర్ గౌడ్ అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని గోదావరిఖని పరశురాంనగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఫోటో, వీడియో గ్రాఫర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని శతాబ్ది సభ్యులు ఫోటో, వీడియో గ్రాఫర్లను శాలువాలతో సత్కరించి ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రెడ్డి భాస్కర్, ఎలగందుల శ్రీనివాస్, శనగరపు మల్లేష్, దుస్సా మహేష్, రామగిరి శ్రీనివాస్, బండారి ప్రసాద్, ఆరెల్లి శ్రీధర్ గౌడ్, గట్టు భీష్మ కుమార్ గౌడ్, కోడి రామకృష్ణ, ములుకుంట్ల శ్రీనివాస్, రెడ్డి శ్యాంప్రసాద్, తిప్పారపు కుమార్, చిప్ప కుమార్, నస్పూరి రమేష్, గడమల్ల రఘు, దాగం రాకేష్, మోర విక్రమ్, దాసరి కిరణ్, మమత, లలిత, రెడ్డి రోజారాణి, శైలజ, ఎర్ర పవన్ కళ్యాణ్‌లను సన్మానించారు. మాచిడి మహేందర్ గౌడ్ మాట్లాడుతూ జీవితంలోని మధుర జ్ఞాపకాలను పదిలంగా ఉంచేది ఫోటోగ్రఫీ అయితే, ఎప్పటికీ గుర్తుండిపోయే అద్భుతమైన దృశ్యాలను కదిలే రూపంలో కళ్లముందు ఉంచేది వీడియోగ్రఫీ అని అన్నారు. ఫోటో, వీడియో గ్రాఫర్లు మనకు కనిపించే దేవుళ్లని కొనియాడారు. ఈ ప్రాంతానికి చెందిన ఫోటో, వీడియో గ్రాఫర్లు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా మారుతూ తమ నైపుణ్యాలను మరింత అభివృద్ధి చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని శతాబ్ది సభ్యులు కంకణాల రవిచంద్ర, కాసర్ల సురేందర్ రెడ్డి, గున్నాల శ్రీధర్ గౌడ్‌తో పాటు పలువురు ఫోటో, వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

# ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



**నర్వ ఆగస్టు 19**
మండల కేంద్రంలో చాయాచిత్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం కెమెరా సృష్టికర్త లూయిస్ జాకస్ మాండ్యే డగ్యూరే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు, అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో చికిత్స పొందుతున్న రోగులకు బ్రెడ్లు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమం లో ఛాయాచిత్ర అసోసియేషన్ అధ్యక్షుడు గోకుల్ సింగ్, ఉపాధ్యక్షుడు ఆనందు భాస్కర్ రెడ్డి,రవీందర్ సింగ్ వీరేష్. అశోక్ యాదవ్. అంజి. నరసింహ. తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించాలి:మండల ప్రత్యేక అధికారి లింగస్వామి.

**- ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం.**




**దౌల్తాబాద్ ఆగష్టు 19**
ఎల్‌నినో ప్రభావంతో రానున్న సెప్టెంబర్‌లో వర్షపాతం గణనీయంగా తగ్గే అవకాశం ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని మండల ప్రత్యేక అధికారి టి.లింగస్వామి సూచించారు. బుధవారం దౌల్తాబాద్ రైతు వేదికలో ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లింగస్వామి మాట్లాడుతూ.. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సంప్రదాయ పంట వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించి, కూరగాయలు, పప్పు ధాన్యాలు తదితర ప్రత్యామ్నాయ పంటల సాగును పెంచాలని సూచించారు. జిల్లాలో ఆయిల్‌పామ్ కర్మాగారం ఏర్పాటు అయినందున రైతులు ఆయిల్‌పామ్ సాగుకు ముందుకు వచ్చి మొక్కల కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.నీటి సంరక్షణకు రైతులు ప్రాధాన్యం ఇవ్వాలని, ఫామ్ పాండ్ల ఏర్పాటుకు వీఎన్‌జీ రాంజీ పథకం కింద 100 శాతం సబ్సిడీ అందుబాటులో ఉందని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పొలాల్లో ఫామ్ పాండ్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో అఫ్జలుద్దీన్, ఏవో సాయికిరణ్, సర్పంచులు దుర్గేష్, బండారు , ప్రకాష్, ఏపీవో రాజు, ఏఈవోలు అభిలాష్, నరేష్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# డ్రగ్ పెడ్లర్లపై సైబరాబాద్ పోలీసుల ఉక్కుపాదం.

●95.41 గ్రాముల వీణహీూ, 50 గ్రాముల OG Kush స్వాధీనం -- ముగ్గురు డ్రగ్ పెడ్లర్లు అరెస్ట్

●మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన డీసీపీలురూ.16.40లక్షల విలువైన డ్రగ్స్ స్వాధీనం

16 మంది వినియోగదారులు అదుపులో


**సైబరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో ఆగస్టు 19 (పీపుల్స్ న్యూస్)**
డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయాలపై సైబరాబాద్ పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తున్నారు. గచ్చిబౌలి పోలీసులు, ఎస్ఓటీ సైబరాబాద్ సంయుక్తంగా నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో ముగ్గురు డ్రగ్ పెడ్లర్లను అరెస్ట్ చేశారు. వారి నుంచి 95.41 గ్రాముల వీణహీూ, 50 గ్రాముల ఌా+ ఖబంష్ట్ర స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.16.40 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను శేరిలింగంపల్లి డీసీపీ సీహెచ్. శ్రీనివాస్, ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్ మీడియా సమావేశంలో వెల్లడించారు.

**16 మంది వినియోగదారులు అదుపులోకి**
ఆగస్టు 11న వట్టినాగులపల్లి కింగ్డమ్ పబ్ రోడ్ వద్ద గచ్చిబౌలి పోలీసులు, ఎస్ఓటీ బృందాలు నిర్వహించిన తనిఖీల్లో డ్రగ్ పెడ్లర్ కొరిపెల్ల యశ్వంత్ సాయి షణ్ముఖ్‌ను 16 మంది డ్రగ్ వినియోగదారులతో కలిసి అదుపులోకి తీసుకున్నారు. విచారణలో యశ్వంత్‌కు కేరళకు చెందిన మహ్మద్ రజల్ అబ్దుల్ గఫూర్, బెంగళూరుకు చెందిన నవీనా కేడీ వీణహీూ సరఫరా చేస్తున్నట్లు వెల్లడైంది.

**కేరళ, బెంగళూరులో ప్రత్యేక బృందాల దాడులు**
దీంతో సైబరాబాద్ పోలీసులు ప్రత్యేక బృందాలను కేరళ, బెంగళూరుకు పంపించి నిందితుల కోసం గాలింపు చేపట్టారు. ఆగస్టు 18న కేరళలోని త్రిస్సూర్‌లో మహ్మద్ రజల్ అబ్దుల్ గఫూర్‌ను అరెస్ట్ చేశారు. విచారణలో యశ్వంత్‌కు 44.41 గ్రాముల వీణహీూ సరఫరా చేసినట్లు, ఆ డ్రగ్‌ను 'సామ్' అనే నైజీరియన్ వ్యక్తి నుంచి పొందినట్లు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. అదే రోజు బెంగళూరులోని బేగూర్‌లో నవీనా కేడీని పోలీసులు అరెస్ట్ చేశారు. ఆమె నివాసంలో నిర్వహించిన తని ఖీల్లో 51 గ్రాముల వీణహీూ, 50 గ్రాముల ఌా+ ఖబంష్ట్ర లభించాయి. ఈ డ్రగ్స్‌ను కేరళకు చెందిన తన స్నేహితుడు అనేశ్వర్ నుంచి పొందినట్లు విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు.

**రూ.16.40 లక్షల విలువైన డ్రగ్స్ స్వాధీనం**
ఈ ఆపరేషన్‌లో మొత్తంగా 95.41 గ్రాముల వీణహీూ, 50 గ్రాముల ఌా+ ఖబంష్ట్ర, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు డీసీపీలు తెలిపారు. స్వాధీనం చేసుకున్న డ్రగ్స్ విలువ సుమారు రూ.16.40 లక్షలు ఉంటుందని వెల్లడించారు.

**యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి**
డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై సైబరాబాద్ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారని డీసీపీలు స్పష్టం చేశారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు మరియు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. డ్రగ్స్ లేదా గంజాయి అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం తెలిసిన వారు వెంటనే డయల్-100 లేదా సైబరాబాద్ పోలీసుల వాట్సాప్ నంబర్ 8712663061కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని డీసీపీలు తెలిపారు.

# విద్యార్థుల అభ్యసన స్థాయి మెరుగుపడేలా బోధన.

**- సర్వతోముఖాభివృద్ధే ఉపాధ్యాయుల లక్ష్యం: ఎంఈఓ గజ్జెల కనకరాజు.**




**దౌల్తాబాద్ ఆగష్టు 19**
మండల పరిధిలోని ప్రాథమిక స్థాయి పాఠశాలల ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాలకు మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు హాజరై మాట్లాడారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే ఉపాధ్యాయుల ప్రధాన లక్ష్యమని, విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దడంతో పాటు వారి అభ్యసన స్థాయిని మెరుగుపరచడం ఉపాధ్యాయుల కర్తవ్యమని అన్నారు. కాంప్లెక్స్ సమావేశాల్లో చర్చించిన అంశాలను పాఠశాల స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను గుర్తించి, వారికి అవసరమైన బోధన అందించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించాలని తెలిపారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు అనిల్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల అభ్యసన స్థాయిని పెంపొందించేందుకు ఉపాధ్యాయులకు అప్పగించిన టాస్కులను విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. జిల్లా నుంచి ప్రత్యేక బృందాలు పాఠశాలలను సందర్శించనున్నందున పాఠశాలకు సంబంధించిన ప్రతి సమాచారాన్ని ఎప్పటికప్పుడు నవీకరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్లు సర్దార్ హుస్సేన్, త్యాగరాజు, మెహరాజ్‌బేగం, సీఆర్పీలు రాజు, చంద్రమౌళి కుమార్‌తో పాటు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సర్వే నంబర్ 329లో మళ్లీ అక్రమ నిర్మాణం..

# ప్రభుత్వ భూమికి రక్షణ ఎక్కడ?

- మహాదేవపురంలో ప్రభుత్వ భూమిలో నిర్మాణాలపై ఆరోపణలు
- చర్యలు తీసుకున్న చోటే మళ్లీ నిర్మాణం.. రెవెన్యూ అధికారుల తీరుపై ప్రశ్నలు
- ప్రభుత్వ సూచన బోర్డు, చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని స్థానికుల డిమాండ్










**కుత్బుల్లాపూర్ : ఆగస్టు 19 (పీపుల్స్ న్యూస్)**
ప్రభుత్వ భూముల పరిరక్షణపై రెవెన్యూ యంత్రాంగం మరింత కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం డివిజన్ మహాదేవపురంలో సర్వే నంబర్ 329లో ప్రభుత్వ భూమిగా పేర్కొంటున్న స్థలంలో మళ్లీ నిర్మాణ పనులు జరుగుతున్నాయనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి.గతంలో ఇదే ప్రాంతంలో అక్రమ నిర్మాణం జరిగినట్లు ఆరోపణలు రావడంతో అధికారులు చర్యలు తీసుకున్నట్లు సమాచారం. అయితే చర్యలు జరిగినట్లు చెబుతున్న అదే ప్రాంతంలో తిరిగి నిర్మాణ పనులు కొనసాగుతుండటం అధికారుల పర్యవేక్షణపై పలు ప్రశ్నలకు తావిస్తోంది.

**అధికారుల నిఘా ఎక్కడ?**
ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు జరగకుండా ముందస్తుగా అడ్డుకోవాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది. ఒకసారి అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకున్న తర్వాత కూడా అదే స్థలంలో మళ్లీ నిర్మాణం ఎలా మొదలైంది? నిర్మాణ పనులు జరుగుతున్న విషయం అధికారుల దృష్టికి రాలేదా? లేక తెలిసినా పట్టించుకోవడంలేదా? అనేప్రశ్నలు స్థానికులనుంచి వినిపిస్తున్నాయి

**ప్రభుత్వ భూమికి సూచన బోర్డు ఏర్పాటు చేయాలి**
సర్వే నంబర్ 329 భూమి ప్రభుత్వ భూమి అయితే, అక్కడ "ఇది ప్రభుత్వ భూమి -- ఆక్రమణ నిషేధం" అని స్పష్టంగా పేర్కొంటూ అధికారిక ప్రభుత్వ సూచన బోర్డు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.అలాగే భూమి చుట్టూ శాశ్వత ఫెన్సింగ్ లేదా బౌండరీ ఏర్పాటు చేసి, భవిష్యత్తులో ఎలాంటి అక్రమ ఆక్రమణలు, నిర్మాణాలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**ఉన్నతాధికారులు దృష్టి సారించాలి**
సర్వే నంబర్ 329పై రెవెన్యూ అధికారులు సమగ్ర సర్వే నిర్వహించి, భూమి హద్దులను అధికారికంగా గుర్తించాలని స్థానికులు కోరుతున్నారు. గతంలో ఇచ్చిన నోటీసులు, చేపట్టిన చర్యలు, ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణాలకు సంబంధించిన అనుమతులు తదితర అంశాలపై విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.అక్రమ నిర్మాణం జరిగినట్లు నిర్ధారణ అయితే నిబంధనల ప్రకారం తక్షణ చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రభుత్వ భూమిని పూర్తిగా రక్షించేందుకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన అధికారులు కేవలం నోటీసులకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని స్థానికులు అంటున్నారు."ప్రభుత్వ భూమి కాపాడాలంటే సూచన బోర్డు ఏర్పాటు చేయాలి.. చుట్టూ ఫెన్సింగ్ నిర్మించాలి.. అక్రమ నిర్మాణాలకు శాశ్వతంగా అడ్డుకట్ట వేయాలి" అని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి, వాస్తవాలను నిర్ధారించి, ప్రభుత్వ భూమి పరిరక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ భూమిలో నిర్మాణ అనుమతులా?

- గాజులరామారం సర్వే నంబర్ 329పై తహసీల్దార్ లేఖతో కలకలం









**కుత్బుల్లాపూర్: ఆగస్టు 19 (పీపుల్స్ న్యూస్)**
గాజులరామారం సర్వే నంబర్ 329లో భూముల వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ రెవెన్యూ శాఖకు చెందిన తహసీల్దార్ 2024 సెప్టెంబర్ 6న GHMC గాజులరామారం సర్కిల్--26 డిప్యూటీ కమిషనర్‌కు పంపిన లేఖలో సర్వే నంబర్ 329/1 నుంచి 329/10 వరకు భూములపై కీలక విషయాలను స్పష్టం చేశారు.తహసీల్దార్ లేఖ ప్రకారం, గాజులరామారం గ్రామానికి అందుబాటులో ఉన్న నకల్ సేత్వార్ ప్రకారం సర్వే నంబర్ 329లో మొత్తం 255.28 ఎకరాల భూమి "గైరాన్ సర్కార్ (Government Land)"గా నమోదై ఉంది. అంతేకాక సర్వే నంబర్ 329/1 నుంచి 329/10 వరకు భూమిని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22-ఏ కింద నోటిఫై చేసినట్లు లేఖలో పేర్కొన్నారు.ఇదే లేఖలో 329/1 నుంచి 329/10 వరకు భూమిని ప్రభుత్వ భూమిగా పరిగణిస్తూ, ప్రభుత్వం ఆధీనంలోనే కొనసాగుతున్నట్లు తహసీల్దార్ స్పష్టం చేశారు. ఈ భూమికి సంబంధించి WP No.23332/16 కేసు హైకోర్టులో పెండింగ్‌లో ఉందని కూడా లేఖలో పేర్కొన్నారు.

**"బిల్డింగ్ పర్మిషన్లు ఇవ్వొద్దు"**
ముఖ్యంగా, సర్వే నంబర్ 329/1 నుంచి 329/10 వరకు భూములకు సంబంధించి ఎటువంటి భవన నిర్మాణ అనుమతులు ఇవ్వవద్దని +నవీజ అధికారులను తహసీల్దార్ కోరడం ఈ లేఖలో కీలక అంశంగా మారింది.ప్రభుత్వ భూమిగా రెవెన్యూ రికార్డుల్లో నమోదై ఉందని, సెక్షన్ 22-ఏ కింద నోటిఫై అయిందని, ప్రభుత్వం ఆధీనంలో ఉందని తహసీల్దార్ లిఖితపూర్వకంగా తెలియజేసిన నేపథ్యంలో ఈ సర్వే నంబర్‌లో ప్లాట్లు, వెంచర్లు, నిర్మాణ అనుమతుల వ్యవహారం ఎలా కొనసాగుతోంది? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.అధికారులపై బాధ్యతఒకవైపు రెవెన్యూ శాఖ రికార్డుల్లో భూమిని ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ +నవీజకి లేఖలు వెళ్తుండగా, మరోవైపు అదే ప్రాంతంలో నిర్మాణాలు, ప్లాట్ల విక్రయాలపై ఆరోపణలు రావడం అధికారుల సమన్వయంపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ప్రభుత్వ భూమిగా రికార్డుల్లో ఉన్న 255.28 ఎకరాల విషయంలో ఇప్పటివరకు ఎలాంటి అనుమతులు ఇచ్చారు? ఎవరికి ఇచ్చారు? ఏ పత్రాల ఆధారంగా ఇచ్చారు? అనే అంశాలపై రెవెన్యూ, GHMC, రిజిస్ట్రేషన్ శాఖలు సమగ్ర విచారణ జరిపి ప్రజలకు వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉందిఇప్పటికే ప్లాట్లు కొనుగోలు చేసిన సామాన్య ప్రజలకు భవిష్యత్తులో న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు తక్షణమే భూమి హక్కులు, అనుమతులు, రిజిస్ట్రేషన్లపై పూర్తి స్థాయి పరిశీలన చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.రెవెన్యూ తహసీల్దార్ లేఖలోని అంశాలపై +నవీజ, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల ఉన్నతాధికారులు స్పందించి సర్వే నంబర్ 329 అసలు స్థితిపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

## ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా... జెండా ఆవిష్కరణ: రమేష్



**జనగామ ఆగస్టు 19**
187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా... బచ్చన్నపేట మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తా కూడలి వద్ద తెలంగాణ ఫోటో అండ్ వీడియో వెల్ఫేర్ అసోసియేషన్ జెండాను బుధవారం ఆవిష్కరించారు. అనంతరం కెమెరా సృష్టికర్త లూయిస్ జాక్విస్ మాండ్ డాగూరే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మచ్చ సతీష్ కుమార్ పాల్గొన్నారు. మండల ఫోటోగ్రాఫర్స్ అధ్యక్షులు సుత్రామె రమేష్ జెండాను ఆవిష్కరించగా, మండల కార్యదర్శి నీల కుమారస్వామి, ఉపాధ్యక్షులు రాపెల్లి సదానందం, గౌరవ అధ్యక్షులు శాంతయ్యతో పాటు సభ్యులు ప్రసాద్, శివ, దశరథ రాజు, చందు, శ్రీకాంత్, వీరప్రసాద్, నర్సింహులు, నరేష్ కుమార్, గణేష్, సిద్దేశ్వర్ పాల్గొన్నారు.

## వలిగొండ మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో ఘనంగా 187 వ ప్రపంచ దినోత్సవం




**వలిగొండ ఆగస్టు 19**
వలిగొండ మండల ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 187వ ప్రపంచ ఫోటో గ్రఫీ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్స్ గౌరవ అధ్యక్షుడు బొమ్మ గాని వెంకటేష్ , కొండూరు రమేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర పథకాలు ఏదైనా ఉన్న ప్రతి ఫోటోగ్రాఫర్ సభ్యునికి అందేలా చూడాలని రాష్ట్రప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు జువ్వగని సుమన్, కోశాధికారి బల్లెపు కృష్ణస్వామి ప్రధాన కార్యదర్శి ఆమనగంటి శ్రీరాములు సహాయ కార్యదర్శి మిర్యాల వెంకటేష్, ప్రచార కార్యదర్శి చిట్టబోయిన తిరుమలేష్, కార్యవర్గ సభ్యులు బద్దం అయ్యప్ప, దంతూరి వెంకటేశం, ఫోటోగ్రాఫర్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటోగ్రాఫర్లకు ఘన సన్మానం



**హైదరాబాద్, ఆగస్టు 19** హైదరాబాద్ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా గగన్ ఫోటోగ్రాఫ్ స్టూడియో అధినేతలు కె. చంద్రారెడ్డి, కె. రాణి దంపతులతో పాటు ఫోటోగ్రాఫర్లు రవి, భరత్ తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం ఫోటోగ్రఫీ రంగానికి, ఫోటోగ్రాఫర్ల సేవలకు గుర్తింపుగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా లయన్ అన్నెం కోటిరెడ్డి మాట్లాడుతూ, "ఈ ప్రపంచంలో మనుషులు, పక్షులు, జంతువులు చనిపోయిన తర్వాత కూడా వాటిని సజీవంగా ఉంచగలిగేది ఒక ఫోటో మాత్రమే. ఫోటోగ్రాఫర్ అంటే కేవలం ఫోటో తీసేవాడు కాదు.. జ్ఞాపకాలను కాలానికి అతీతంగా నిలిపే కథకుడు" అని అన్నారు.జీవితంలోని ఎన్నో మధురమైన క్షణాలను ఒకే చిత్రంలో పదిలపరిచి, వాటిని భవిష్యత్ తరాలకు అందించడంలో ఫోటోగ్రాఫర్ల పాత్ర ఎంతో గొప్పదని ఆయన పేర్కొన్నారు. పెళ్లిళ్లు, పండుగలు, సామాజిక కార్యక్రమాలు, ప్రకృతి దృశ్యాలు ఇలా ప్రతి సందర్భంలోనూ ఫోటోగ్రాఫర్లు అందించే సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.కార్యక్రమంలో పాల్గొన్న లయన్స్ క్లబ్ సభ్యులు చేకూరి హనుమంతు నాయుడు, +మీ కోఆర్డినేటర్ శ్రీ లయన్ ప్రొఫైల్ రెడ్డి, డి. రవి గౌడ్, శ్రీనివాస్ తదితరులు ఫోటోగ్రాఫర్లను అభినందించారు.ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటోగ్రాఫర్లను సత్కరించడం ద్వారా వారి వృత్తిపట్ల గౌరవాన్ని చాటిన ఈ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కెమెరాలో బంధించిన ప్రతి చిత్రం ఒక జ్ఞాపకం మాత్రమే కాదు.. కాలం చెరిగించలేని చరిత్రకు ఒక సాక్ష్యం అని నిర్వాహకులు పేర్కొన్నారు.

గురువారం, ఆగస్టు 20, 2026

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# 'సి.ఇ.ఐ.ఆర్' పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న25 మొబైల్ ఫోన్లు రికవరీ

●బాధితులకు అందజేసిన అత్తాపూర్ పోలీసులు







హైదరాబాద్ కమిషనరేట్: క్రైమ్ బ్యూరో ఆగస్టు 19 (పీపుల్స్ న్యూస్) కేంద్ర ప్రభుత్వ 'సి.ఇ.ఐ.ఆర్' పోర్టల్ సహాయంతో రికవరీ చేసిన సుమారు ?2,00,000 లక్షల రూపాయల విలువ కలిగిన 25 మొబైల్ ఫోన్లను అత్తాపూర్ పోలీసులు బుధవారం బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా అత్తాపూర్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎ. సీతయ్య ఫోన్ బాధితులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, తగిన ఆధారాలు సరిచూసుకున్న అనంతరం వారి మొబైల్ ఫోన్లను నేరుగా అందజేశారు. పోయాయనుకున్న తమ విలువైన ఫోన్లు తిరిగి లభించడంతో బాధితులు తీవ్ర ఆనందం వ్యక్తం చేస్తూ, అత్తాపూర్ పోలీసులకు , క్రైమ్ టీమ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ ఎ. సీతయ్య మాట్లాడుతూ: "ఎవరైనా తమ మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్నా లేదా దొంగతనానికి గురైనా కంగారు పడకుండా వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో గానీ లేదా ఆన్‌లైన్ ద్వారా సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేసుకోవాలి. జజు×= పోర్టల్‌లో ఐఎంఈఐ నంబర్‌ను బ్లాక్ చేయడం ద్వారా ఫోన్ దుర్వినియోగం కాకుండా చూడటమే కాకుండా, దానిని త్వరగా ట్రాక్ చేసి రికవరీ చేయడానికి సులభమవుతుంది" అని సూచిం చారు.ఈ కార్యక్రమంలో అత్తాపూర్ పోలీస్ స్టేషన్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ నాయక్ తో పాటు క్రైమ్ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ-సిగరెట్లు, నిషేధిత విదేశీ సిగరెట్లతో ముగ్గురి అరెస్ట్

● రూ. 2 లక్షల విలువైన సొత్తు స్వాధీనం




హైదరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో ఆగస్టు 19 (పీపుల్స్ న్యూస్) ఈ-సిగరెట్లు (వేప్స్),నిషేధిత విదేశీ సిగరెట్లను అక్రమంగా భద్రపరిచి, వినియోగదారులకు విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను కమిషనర్స్ టాస్క్ ఫోర్స్ (జూబ్లీహిల్స్ జోన్) బంజారాహిల్స్ పోలీసులు సంయుక్తంగా అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ. 2,00,000/- విలువైన అక్రమ పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.వివరాల ప్రకారం........ శ్రీనగర్ కాలనీలో గల "స్మోకర్స్.ఇన్" అనే షాప్‌పై పోలీసులు దాడి చేశారు. అక్కడ చట్టవిరుద్ధంగా ఈ-సిగరెట్లు, నిషేధిత విదేశీ సిగరెట్లను భద్రపరిచి, వినియోగదారులకు విక్రయిస్తున్న శ్రీనగర్ కాలనీకిచెందిన.మహమ్మద్ మునీర్ (26), అబ్దుల్ రెహమాన్ మిర్హాజ్ (25) మహమ్మద్ ఇయాస్ (19)లు హైదరాబాద్‌కు వచ్చి శ్రీనగర్ కాలనీలో 'స్మోకర్స్.ఇన్' పేరుతో వ్యాపారం ప్రారంభించినట్లు వెల్లడైంది. నగరంలో ఈ-సిగరెట్లు, విదేశీ సిగరెట్లకు డిమాండ్ ఎక్కువగా ఉందని గ్రహించిన వీరు, ముంబై నుండి సగటున రూ. 600/- నుండి రూ. 800/- లకు కొనుగోలు చేసి, ఇక్కడ రూ. 2,500/- ల వరకు అధిక ధరలకు విక్రయిస్తూ అక్రమ లాభాలు అర్జిస్తున్నట్లు తేలింది. "ఎలక్ట్రానిక్ సిగరెట్ల నిషేధ చట్టం" ప్రకారం ఈ-సిగరెట్ల విక్రయం, తయారీ, దిగుమతి, పంపిణీ, రవాణా, నిల్వ ప్రకటనలు పూర్తిగా నిషేధించబడ్డాయి. అందిన విశ్వసనీయ సమాచారం మేరకు, హైదరాబాద్ బంజారాహిల్స్ పరిధిలోని పైన తెలిపిన ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వీరివద్ద నుంచి మొత్తం వేప్స్ 53, లిక్విడ్లు: 10, విదేశీ సిగరెట్ పెట్టెలు: 76 బాక్సులు (వీటి మొత్తం విలువ సుమారు రూ. 2,00,000 స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ కమిషనర్స్ టాస్క్ ఫోర్స్ జూబ్లీహిల్స్ జోన్ ఇన్స్పెక్టర్ చాకలి యాదేందర్, సబ్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ జాహిద్ బృందం, బంజారాహిల్స్ పోలీసులతో కలిసి ఈ దాడి నిర్వహించి నిందితులను పట్టుకున్నారు.

# బాలికల అక్రమ రవాణా కేసులో 33 మందికి శిక్షలు

●ఐదుగురికి జీవిత ఖైదు.. మరో 28 మందికి వివిధ శిక్షలు

●తొమ్మిది మంది బాధిత బాలికలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల పరిహారం

హైదరాబాద్,క్రైమ్ బ్యూరో ఆగస్టు 19 (పీపుల్స్ న్యూస్) బాలికల అక్రమ రవాణా, వ్యభిచారంలోకి నెట్టడం, లైంగిక దోపిడీకి పాల్పడిన కేసులో 33 మంది నిందితులను దోషులుగా నిర్ధారిస్తూ హైదరాబాద్ హకా భవన్‌లోని పోక్సో ప్రత్యేక సెషన్స్ కోర్టు (ఎఫ్‌టీఎస్‌సీ) బుధవారం తీర్పు వెలువరిoచింది. వీరిలో ఐదుగురికి జీవిత ఖైదు విధించింది. మరో 28 మందికి వివిధ కాలపరిమితులతో కఠిన కారాగార శిక్షలు విధించింది.సీఐడీ హైదరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో 2015లో నమోదైన క్రైం నంబర్ 14/2015కు సంబంధించిన కేసులో విచారణ పూర్తయింది. మహిళల భద్రత విభాగం ఆధ్వర్యంలో దర్యాప్తు జరిగిన ఈ కేసులో పోక్సో చట్టం, ఐపీసీ, ఇమ్మోరల్ ట్రాఫిక్ (ప్రివెన్షన్) యాక్ట్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టంలోని వివిధ సెక్షన్ల కింద అభియోగాలు నమోదయ్యాయి.

### ఉద్యోగం పేరుతో మోసం

2015 జులై 17న బాధితురాలు సీఐడీని ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. గ్రామంలో వ్యవసాయ పనులు చేసుకుంటున్న ఆమెకు పరిచయస్తుడైన వ్యక్తి ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికాడు. అనంతరం ఆమెను ఏ1 నుంచి ఏ3 నిందితులకు పరిచయం చేసి వివిధ ప్రాంతాలకు తీసుకెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొంది. అక్కడ ఆమెను బలవంతంగా వ్యభిచారంలోకి నెట్టడంతోపాటు పలువురితో లైంగికంగా సంబంధాలు పెట్టుకునేలా ఒత్తిడి చేసినట్లు తెలిపింది. సుమారు నాలుగు నెలల పాటు నిందితుల నియంత్రణలో ఉన్న బాధితురాలు వారి నుంచి తప్పించుకుని సీఐడీ కార్యాలయానికి చేరుకుని ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు వ్యభిచార గృహాలపై దాడులు నిర్వహించారు.

### 9 మంది బాలికలకు విముక్తి

దాడుల సందర్భంగా ఏ1 నుంచి ఏ45 వరకు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తొమ్మిది మంది మైనర్ బాలికలతో పాటు పలువురు బాధితులను రక్షించారు. నేరానికి సంబంధించిన కీలక ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం శాస్త్రీయ, సమగ్ర దర్యాప్తు చేపట్టి నిందితులపై ఛార్జిషీట్ దాఖలు చేశారు.ప్రత్యేక సెషన్స్ జడ్జి ఉదయ్ భాస్కర్‌రావు విచారణ అనంతరం 33 మంది నిందితులను దోషులుగా నిర్ధారిస్తూ శిక్షలు విధించారు. ఈ కేసు లో ఐదుగురికి జీవిత ఖైదు, ముగ్గురికి 14 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, 14 మందికి 10 ఏళ్ల కఠిన కారాగార శిక్ష,11 మందికి మూడేళ్ల కఠిన కారాగార శిక్ష, పోక్సో చట్టం, ఐపీసీ, ఇమ్మోరల్ ట్రాఫిక్ (ప్రివెన్షన్) యాక్ట్‌లోని వివిధ నిబంధనల కింద ఈ శిక్షలు విధించారు.బాధితులకు రూ.45 లక్షల పరిహారం నిందితుల దారుణ చర్యల కారణంగా శారీరక, మానసిక వేదనకు గురైన తొమ్మిది మంది బాధిత బాలికలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.45 లక్షల పరిహారం చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించింది. చట్ట ప్రకారం ఇప్పటికే అందిన పరిహారానికి అదనంగా ఈ మొత్తాన్ని చెల్లించాలని పేర్కొంది. పరిహారం చెల్లింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని డీఎల్ఎస్ఏ కార్యదర్శిని ఆదేశించింది. నిందితులపై విధించిన జరిమానా మొత్తాన్ని కూడా బాధితులకు పరిహారంగా అందించాలని కోర్టు సూచించింది. ఈ కేసులో డీఎస్పీలు సురేశ్‌బాబు, కె. శ్రీనివాసరావు, ఇన్‌స్పెక్టర్ కె. బాలరాం రెడ్డి దర్యాప్తు అధికారులు గా వ్యవహరించారు. కోర్టు డ్యూటీ అధికారిగా హెడ్ కానిస్టేబుల్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి (హెచ్‌సీ-2044), కేసు మానిటరింగ్ అధికారిగా సీఐడీ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె. సత్యనారాయణరెడ్డి వ్యవహరించారు. ప్రభుత్వ న్యాయవాది, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మరెల్ల రమాదేవి కేసును వాదించారు. మహిళలు, బాలికల అక్రమ రవాణా, లైంగిక దోపిడీ వంటి తీవ్రమైన నేరాల్లో శాస్త్రీయ దర్యాప్తు, సమర్థవంతమైన ప్రాసిక్యూషన్‌తో నిందితులకు శిక్షలు పడేలా చేసిన ఈ తీర్పు కీలకమని సీఐడీ మహిళా భద్రత విభాగం పేర్కొంది. బాధితులకు రక్షణ, పునరావాసం, పరిహారం అందించడంతో పాటు నేరస్థులను చట్టం ముందు నిలబెట్టడమే లక్ష్యమని స్పష్టం చేసింది.

# ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలి

ట్రాఫిక్-X డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె. రాహుల్ రెడ్డి











మల్కాజ్గిరి కమిషనరేట్,క్రైమ్ బ్యూరో ఆగస్టు 19 (పీపుల్స్ న్యూస్): ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించడం ద్వారా ప్రతి ఒక్కరూ రహదారి భద్రతను కాపాడుకోవచ్చని ట్రాఫిక్-X డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె. రాహుల్ రెడ్డి అన్నారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి ఆదేశాల మేరకు ట్రాఫిక్-X డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె. రాహుల్ రెడ్డి పర్యవేక్షణలో, "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా బుధవారం తిరుమలగిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పల్లవి స్కూల్, బోయిన్‌పల్లి లో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మైనర్లు వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్, నిర్లక్ష్యంగా ,ప్రమాదకరంగా వాహనం నడపడం, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగించడం వంటి ప్రమాదకర చర్యల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. హెల్మెట్ , సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించడం, లేన్ క్రమశిక్షణ పాటించడం, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించడం, వేగ పరిమితులను పాటించడం, జీబ్రా క్రాసింగ్ వద్ద పాదచారులకు ప్రాధాన్యత ఇవ్వడం , ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించడం ద్వారా ప్రతి ఒక్కరూ రహదారి భద్రతను కాపాడుకోవచ్చని వివరించారు.ప్రత్యేకంగా మైనర్లు చట్టబద్ధమైన వయస్సు పూర్తి కాకుండా ,చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మోటారు వాహనాలు నడపరాదని విద్యార్థులకు వివరించారు. అటువంటి ఉల్లంఘనలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ట్రాఫిక్ నిబంధనలు మరియు రహదారి భద్రతకు సంబంధించిన పలు సందేహాలను నివృత్తి చేసుకున్నారు. తాము ట్రాఫిక్ నియమాలను పాటించడంతో పాటు తమ తల్లిదండ్రులు, బంధువులు మరియు స్నేహితులను కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా ప్రోత్సహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్, తిరుమలగిరి డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జి. శంకర్ రాజుపాఠశాల ప్రిన్సిపాల్, యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

# 'శక్తి'తో బీటెక్ చదివే అవకాశం కోల్పోతున్నాం! - జీవో నం.97 రద్దు చేయాలని పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళన



హైదరాబాద్ :శక్తి స్కీం పేరుతో పాలిటెక్నిక్ విద్యను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయడాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ విద్యార్థులు ఆందోళనలు చేపట్టారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో తమ భవితవ్యం ప్రశ్నార్థకం అవుతుందని, జీవో నెంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. విలీన ప్రక్రియతో పాలిటెక్నిక్ విద్యార్థులు బీటెక్?లో చేరే లేటరల్ ఎంట్రీ విధానానికి స్వస్తి పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు హైదరాబాద్ నగరంలోని రాయదుర్గం మాసబ్ ట్యాంక్, లెదర్ టెక్నాలజీ కళాశాల, సికింద్రాబాద్, రామాంతాపూర్ సహా నగరంలోని ఇతర పాలిటెక్నిక్ కళాశాల ఎదుట విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాలు చేపట్టారు.విద్యార్థులు, అధ్యాపకులు, సాంకేతిక విద్యానిపుణులతో విస్తృతంగా చర్చించకుండా ఏకపక్ష నిర్ణయాలతో వేలాది మంది విద్యార్థుల ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలపై తీవ్ర ప్రభావం పడుతోందని వారు వాపోయారు. పాలిటెక్నిక్ కళాశాలలను యథావిధిగా సాంకేతిక విద్యాశాఖ పరిధిలోనే కొనసాగించాలని కోరారు.శక్తి రద్దుకు డిమాండ్ : శక్తి విధానాన్ని తీసుకురావడాన్ని నిరసిస్తూ మాసబ్?ట్యాంక్? పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఆందోళన చేపట్టారు. డిప్లొమా చదివే విద్యార్థులకు శక్తి విధానం అమలు చేస్తే భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివేందుకు ఆస్కారం ఉండదని, చిన్న ఉద్యోగాలకే తాము పరిమితమయ్యే పరిస్థితి నెలకొంటుందని విద్యార్థులు వాపోయారు.జీవో నంబర్? 97పై పోరాటం : జీవో-97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాయదుర్గంలోని ప్రభుత్వ లెదర్ టెక్నాలజీ కళాశాల వద్ద విద్యార్థులు భారీ ఆందోళన చేపట్టారు. కళాశాల ఎదుట సుమారు 200 మంది విద్యార్థులు నిరసన చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. "శక్తి డౌన్ డౌన్", "జీవో-97 రద్దు చేయాలి", "పాలిటెక్నిక్ విద్యను కాపాడాలి" అంటూ ఆందోళనకారులు పెద్దఎత్తున నినదించారు. ఈ నిర్ణయం వల్ల భవిష్యత్తులో వేలాది మంది విద్యార్థుల ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలపై తీవ్ర ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులను పోలీసులు అడ్డుకునేందుకు ప్రయత్నించడంతో కాసేపు ఉద్రిక్తత నెలకొంది."మమ్మల్ని( విద్యార్థులను)అడగకుండా వాళ్లకు వాళ్లే నిర్ణయం తీసుకుంటే మా చదువులు ఏమవ్వాలి. దీనివల్ల మాకు రెండు సంవత్సరాలు వృథా అవుతుంది. మొదట్లోనే ఈ విషయం చెప్పి ఉంటే మేము పాలిటెక్నిక్ చదివేవాళ్లం కాదు. పాలిటెక్నిక్ విద్యను శక్తిలో కలపద్దని కోరుతున్నాం. దీనివల్ల మేము తీవ్రంగా నష్టపోతాం"- పాలిటెక్నిక్ విద్యార్థినిపాలిటెక్నిక్ విద్యను పరిరక్షించాలి : ఈస్ట్ మారేడుపల్లిలో విద్యార్థుల ఆందోళనకు అఖిల భారత విద్యార్థి పరిషత్ మద్దతు ప్రకటించింది. పాలిటెక్నిక్ విద్య కేవలం నైపుణ్య శిక్షణకు పరిమితమైన వ్యవస్థ కాదని, పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక నిపుణులను తయారు చేసే ప్రత్యేక సాంకేతిక విద్యా వ్యవస్థ అని అన్నారు."మాకు జీవో నంబర్ 97 వల్ల తీవ్ర నష్టం జరుగుతుంది. కొత్త విధానంతో మేం బీటెక్ చేయడానికి అవకాశం లేదు. కేవలం డిప్లొమాతో ఉద్యోగంలో చేరితే ఒక లేబర్?కు ఇచ్చే శాలరీ ఇస్తారు. దాంతో మా కుటుంబాలను పోషించలేం. మాకు పెద్దపెద్ద లక్ష్యాలు ఉన్నాయి. ఈ శక్తి స్కీంను వెంటనే ఆపేసి పాత విధానాన్నే అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరుతున్నాం. కొత్త జీవోను రద్దు చేసేంతవరకు ఆందోళన కొనసాగిస్తాం" - పాలిటెక్నిక్ విద్యార్థికలెక్టర్ కార్యాలయం ముట్టడి : జీవో నెంబర్ 97ని వెంటనే రద్దు చేయాలంటూ డి.ఎస్.ఎఫ్.ఐ అధ్వర్యంలో పాలిటెక్నిక్ విద్యార్థులు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంను ముట్టడించారు. విద్యార్థులు లోనికి వెళ్లకుండా పోలీసులు కలెక్టరేట్ గేట్లు మూసి వేసి భారీకేడ్లు పెట్టారు. విద్యార్థులను అడ్డుకోవడంతో వారి మధ్య తోపులాట చోటుచేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో పాలిటెక్నిక్ తమ భవిష్యత్తు ఆగమ్యగోచరంగా మారిందని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. మేడ్చల్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు డివైఎఫ్?ఐ విద్యార్థి సంఘం నాయకుల ఆధ్వర్యంలో విద్యార్థులు కళాశాల నుంచి ర్యాలీగా బయలుదేరి మేడ్చల్ బస్ డిపో వద్ద ధర్నా నిర్వహించారు.

# తెలంగాణ పోలీసు శాఖలో మానవ వనరులను పునర్వ్యవస్థీకరణ

● డిజిపి సి. వి. ఆనంద్









మారుతున్న నేర స్వభావం, ప్రజా భద్రతకు ఎదురవుతున్న కొత్త సవాళ్లకు అనుగుణంగా తెలంగాణ పోలీసు శాఖలో మానవ వనరులను పునర్వ్యవస్థీకరిస్తున్నట్లు డిజిపి సి. వి. ఆనంద్ తెలిపారు. తెలంగాణ పోలీస్ అకాడమీ లో బుధ వారం జరిగిన సమావేశంలోఆయనమాట్లాడుతూ ఒకప్పుడు వామపక్ష తీవ్రవాదం, ఉగ్రవాదం ప్రధాన సవాళ్లుగా ఉండగా.. ప్రస్తుతం డ్రగ్స్, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ బెట్టింగ్, పెట్టుబడి మోసాలు, ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రత, ఆహార కల్తీ వంటి అంశాలు పోలీసులకు కొత్త సవాళ్లుగా మారాయని చెప్పారు.

**513 మందికి కొత్త బాధ్యతలు**

గ్రేహౌండ్స్, ఆక్టోపస్, ఎస్ఐబీ తదితర ప్రత్యేక విభాగాల నుంచి 513 మంది సిబ్బందిని ఎనిమిది విభాగాలకు అవసరాలకు అనుగుణంగా కేటాయించారు. వీరిలో ఐదుగురు ఇన్‌స్పెక్టర్లు, 22 మంది ఎస్ఐలు, 14 మంది ఏఎస్ఐలు, 84 మంది హెడ్ కానిస్టేబుళ్లు, 388 మంది కానిస్టేబుళ్లు ఉన్నారు.అత్యధికంగా 224 మందిని ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, రోడ్డు భద్రత విభాగానికి కేటాయించారు. ఆహార కల్తీ, డ్రగ్ కంట్రోల్‌కు 80 మంది, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు 79 మంది, సివిల్ సప్లయిస్‌కు 28 మంది, డిజిపి కార్యాలయం--టి-స్పార్క్‌కు 27 మంది, ఏసీబీ, సీఐడీ, సైబర్ సెక్యూరిటీ బ్యూరోలకు 25 మంది చొప్పున కేటాయించారు.

**రెండు నెలల అటాచ్‌మెంట్ తర్వాత..**

కొత్త బాధ్యతలు అప్పగించే ముందు సిబ్బందిని వివిధ విభాగాల్లో రెండు నెలల పాటు అటాచ్‌మెంట్‌పై పనిచేయించామని డిజిపి తెలిపారు. ప్రభుత్వ అనుమతితో ఆయా విభాగాల్లో పోస్టుల ఏర్పాటు ఆధారంగా తుది కేటాయింపులు చేశామన్నారు. సిబ్బంది విద్యార్హతలు, అనుభవం, నేపథ్యాన్ని పరిశీలించడంతో పాటు వ్యక్తిగతంగా ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు చెప్పారు. కొత్త విభాగాల విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించేందుకు తెలంగాణ పోలీస్ అకాడమీలో 11 రోజుల ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు వెల్లడించారు.

**తీవ్రవాదం నుంచి సైబర్ నేరాల వరకు..**

తెలంగాణలో 1980, 1990 దశకాల్లో వామపక్ష తీవ్రవాదం తీవ్రంగా ఉండేదని డీజీపీ గుర్తుచేశారు. అప్పటి పరిస్థితుల్లో ప్రత్యేక పోలీసు బలగం అవసరమై 1987లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు హయాంలో కేఎస్ వ్యాస్ నేతృత్వంలో ప్రత్యేక విభాగం ఏర్పడిందని తెలిపారు. అదే క్రమంలో గ్రేహౌండ్స్ రూపుదిద్దుకుందని చెప్పారు. గ్రేహౌండ్స్, ఎస్ఐబీ తదితర విభాగాలు మావోయిస్టు కార్యకలాపాల నియంత్రణలో కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. 2017 తర్వాత తెలంగాణలో మావోయిస్టు కార్యకలాపాలు గణనీయంగా తగ్గాయని, అయితే ఛత్తీస్‌గఢ్, ఒడిశా, జార్ఖండ్ తదితర రాష్ట్రాల్లో కార్యకలాపాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇటీవల కర్రెగుట్టల ప్రాంతాన్ని సందర్శించిన సందర్భంగా అక్కడ మౌలిక వసతుల కొరత స్పష్టంగా కనిపించిందని, కొన్ని ప్రాంతాల్లో రహదారులు, పాఠశాలలు, వైద్య సదుపాయాలు ఇంకా మెరుగుపడాల్సి ఉందన్నారు. 2007లో హైదరాబాద్‌లో లుంబినీ పార్క్, చార్మినార్ ప్రాంతాల్లో జరిగిన ఉగ్రదాడుల నేపథ్యంలో ప్రత్యేక కౌంటర్ టెర్రరిజం సామర్థ్యాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఏర్పడిందని, దాని ఫలితంగా ఆక్టోపస్ వంటి ప్రత్యేక విభాగాలు అభివృద్ధి చెందాయని డిజిపి వివరించారు.

**విద్యార్థులపై డ్రగ్స్ పంజా**

యువతలో డ్రగ్స్ వినియోగం పెరుగుతుండటం ఆందోళన కలిగించే అంశమని డిజిపి సి వి ఆనంద్ అన్నారు. గతేడాది 835 మంది విద్యార్థుల్లో డ్రగ్స్ ఆనవాళ్లు గుర్తించినట్లు తెలిపారు. మరో విశ్వవిద్యాలయంలో నిర్వహించిన అధ్యయనంలో సుమారు 70 శాతం మంది విద్యార్థులు డ్రగ్స్‌కు గురైనట్లు తేలిందని చెప్పారు. డ్రగ్స్ సరఫరా గొలుసును పూర్తిగా అడ్డుకోవడంతో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యా సంస్థల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లలను ఇప్పుడే కాపాడుకోకపోతే భవిష్యత్తులో పరిస్థితి మరింత తీవ్రంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

**సైబర్ నేరాల్లో రూ.1,750 కోట్ల నష్టం**

సైబర్ నేరాలు మరో ప్రధాన సవాలుగా మారాయని డిజిపి తెలిపారు. ఆన్‌లైన్ బెట్టింగ్, పెట్టుబడి మోసాలు, నకిలీ యాప్‌ల ద్వారా మోసాలు పెరుగుతున్నాయని చెప్పారు. గత ఏడాది తెలంగాణలో సైబర్ నేరాల కారణంగా సుమారు రూ.1,750 కోట్ల ఆర్థిక నష్టం జరిగినట్లు తెలిపారు. సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక విభాగాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

**రోడ్డు భద్రతకు పెద్దపీట**

తాజా పునర్వ్యవస్థీకరణలో రోడ్డు భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు డీజీపీ తెలిపారు. గత ఏడాది తెలంగాణలో రోడ్డు ప్రమాదాల్లో సుమారు 8 వేల మంది ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియంత్రణ, అమలును మరింత బలోపేతం చేసేందుకు 224 మంది సిబ్బందిని ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, రోడ్డు సేఫ్టీ విభాగానికి కేటాయించినట్లు తెలిపారు.ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి వాటికి సంబంధించిన ఇంజినీరింగ్ లోపాలను సరిదిద్దేందుకు సంబంధిత ప్రభుత్వ శాఖలతో కలిసి పనిచేస్తామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక రోడ్డు భద్రత కార్యక్రమాన్ని చేపట్టేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు వెల్లడించారు.

**క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలి**

కొత్త బాధ్యతలు స్వీకరిస్తున్న సిబ్బంది నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలని డీజీపీ సూచించారు. శారీరక దారుఢ్యాన్ని కాపాడుకోవడంతో పాటు విధుల్లో నిర్లక్ష్యానికి తావివ్వకూడదన్నారు. కొత్త బాధ్యతలకు అనుగుణంగా తమను తాము తీర్చిదిద్దుకుని క్రమశిక్షణతో, వృత్తి నైపుణ్యంతో పనిచేయాలని సూచించారు.గ్రేహౌండ్స్, ఆక్టోపస్ విభాగాల్లో ఫీల్డ్ ఆపరేషన్లు, నిర్వహణ, శిక్షణ తదితర అవసరాలకు సరిపడా సిబ్బందిని కొనసాగించినట్లు డిజిపి తెలిపారు. మూడు నెలల అనంతరం సిబ్బంది అవసరాలు, పనితీరును మరోసారి సమీక్షిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో ఆక్టోపస్, సీఐడీ, ఎస్ఐబీ, ఇంటెలిజెన్స్ తదితర ప్రత్యేక విభాగాలకు చెందిన సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# ఏక్లాస్‌పూర్‌లో ఎయిడ్స్ నివారణపై అవగాహన సదస్సు



**మంథని: 19 ఆగష్టు**

మంథని మండలం ఏక్లాస్‌పూర్ గ్రామంలో బుధవారం పల్లె దవాఖాన వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఎయిడ్స్ నివారణ, హెచ్ఐవీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు హెచ్ఐవీ, ఎయిడ్స్ వ్యాధులపై అవగాహన కల్పించడంతో పాటు వ్యాధి వ్యాప్తికి గల కారణాలు, లక్షణాలు, నివారణ మార్గాలు, చికిత్స విధానాల గురించి వివరించారు. ప్రజలు ఎలాంటి అపోహలకు గురికాకుండా వ్యాధిపై శాస్త్రీయమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎంఎల్‌హెచ్‌పీ డి. జ్యోతి మాట్లాడుతూ హెచ్ఐవీని ప్రారంభ దశలోనే గుర్తించి, వైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండా చికిత్స తీసుకుంటే ఆరోగ్యంగా జీవించవచ్చని తెలిపారు. హెచ్ఐవీ ఉందో లేదో నిర్ధారించుకోవడానికి రక్త పరీక్ష చేయించుకోవడం ముఖ్యమని పేర్కొన్నారు. అనుమానం ఉన్నప్పుడు నిర్లక్ష్యం చేయకుండా సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. హెచ్ఐవీ ఎలా సంక్రమిస్తుంది, ఏ విధంగా వ్యాప్తి చెందదు, వ్యాధిని నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సురక్షితమైన ఆరోగ్య పద్ధతులపై ప్రజలకు వివరించారు. హెచ్ఐవీ ఉన్న వ్యక్తుల పట్ల వివక్ష చూపకుండా వారికి వైద్యపరమైన సహకారం, మానసిక ధైర్యం అందించాలని సూచించారు. సమాజంలో హెచ్ఐవీపై ఉన్న అపోహలను తొలగించేందుకు ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించడంలో భాగస్వాములు కావాలని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఈఓ ఎం. శ్రీనివాస్, హెల్త్ సూపర్‌వైజర్ ఉమాదేవి, ఐసీటీసీ కౌన్సిలర్ సత్యానందం, కమ్యూనిటీ కోఆర్డినేటర్ రాజేశ్వరి, ల్యాబ్ టెక్నీషియన్ సుకుమార్, ఏఎన్ఎం స్వప్న, ఆశా వర్కర్లు రజిత, రాజేశ్వరి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కోయిల్‌సాగర్ నీరు విడుదలతో రైతులకు ఆనందం

...జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఎస్.సూర్య మోహన్ రెడ్డి



**మరికల్, 19 ఆగష్టు :**

కోయిల్‌సాగర్ ప్రాజెక్టు నుంచి కుడి కాలువ ద్వారా 200 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 100 క్యూసెక్కుల నీటిని రైతుల పంట పొలాలకు విడుదల చేయడం వల్ల కోయిలసాగర్ కుడి, ఎడమ కాలువల కింద సాగు చేసే రైతులకు లబ్ధి చేకూరుతుందని నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎస్.సూర్య మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం కోయిల సాగర్ డ్యాం వద్ద కుడి, ఎడమ కాలువలకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా సూర్య మోహన్ రెడ్డి మాట్లాడుతూ నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి, కుంభం శివకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. ఇట్టి నీటితో చెరువులు, కుంటలు నిండడంతో పాటు భూగర్భ జలాలు పెరిగి, బోర్లలో నీటిమట్టం మెరుగుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి, ధన్వాడ సింగిల్ విండో చైర్మన్ వెంకటరామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి, మరికల్, వెంకటాపూర్ సర్పంచులు గూప చెన్నయ్య, విజయ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బెళగంది వీరన్న, రామకృష్ణ రెడ్డి, రాకొండ నరహరి, రాజు, రఘు, తదితరులు పాల్గొన్నారు.

# కస్టమర్లకు నాణ్యమైన సర్వీస్ అందించాలి

● మాజీమంత్రి హరీశ్ రావు










స్థానిక బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.





**అమీన్‌పూర్, ఆగస్టు 19 (పీపుల్స్ న్యూస్)**

కస్టమర్లకు నాణ్యమైన ప్రమాణాలతో కూడిన సర్వీస్‌ను అందించాలని మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావుఅన్నారు. అమీన్‌పూర్ జీహెచ్ఎంసీ సర్కిల్ పరిధిలోని సుల్తాన్ పూర్ మెడికల్ డివైస్ చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన రుద్ర విల్లాస్ టీ పాయింట్‌ను మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ వారి అభిమానాన్ని పొందుతూ వ్యాపారాన్ని విజయ వంతంగా ముందుకు తీసుకెళ్లాలని నిర్వాహకులకు ఆకాంక్షించారు. అనంతరం హోటల్ నిర్వాహకులు ముఖ్య అతిథిగా విచ్చేసిన హరీష్ రావును ప్రత్యేకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, స్థానిక మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, హోటల్ నిర్వాహకులు,

# నైట్రాజెపామ్ అక్రమ విక్రయాలు చేస్తున్న ముఠా గుట్టురట్టు.. ముగ్గురి అరెస్ట్



**హైదరాబాద్, ఆగస్టు19:** రంగారెడ్డి జిల్లాలో నైట్రాజెపామ్-10 ఎంజీ టాబ్లెట్లు విక్రయిస్తున్న ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. అందుకు సంబంధించి ముగ్గురి వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 1,840 నైట్రాజెపామ్ టాబ్లెట్లతోపాటు మూడు సెల్ ఫోన్లు, రూ.1000 స్వాధీనం చేసుకున్నారు. ఆగస్టు 18వ తేదీన గార్స్ ఆసుపత్రి సమీపంలో మహ్మద్ అష్ఫాక్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి వద్ద నుంచి 800 నైట్రాజెపామ్ టాబ్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అతడిని విచారించారు. అతడు ఇచ్చిన సమాచారంతో మరో ఇద్దరు నిందితులు రామ్‌జానే, మహ్మద్ ఇమ్రాన్‌లను అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారి వద్ద నుంచి కూడా భారీగా ఈ టాబ్లెట్లు స్వాధీనం చేసుకున్నారు.ఈ స్వాధీనం చేసుకున్న టాబ్లెట్ల విలువ రూ.1.23 లక్షలు ఉంటుందని పోలీసులు వెల్లడించారు. ఈ ఒక్కో టాబ్లెట్ రూ. 20కి కొనుగోలు చేసి.. రూ.50కి నిందితులు విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడించారని తెలిపారు. ఈ మత్తుమందు అక్రమ విక్రయాల ద్వారా వీరు భారీగా లాభాలు ఆర్జిస్తున్నారని పోలీసులు గుర్తించారు. మరోవైపు ఈ మందు ప్రధాన సరఫరాదారులుగా రోహన్, కరణ్, నదే అజయ్‌గా గుర్తించామని చెప్పారు. అయితే ప్రధాన సరఫరాదారులు ప్రస్తుతం పరారీలో ఉన్నారని వెల్లడించారు. వారి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టినట్లు వివరించారు. కమిషనర్ టాస్క్‌ఫోర్స్ రాజేంద్రనగర్ జోన్, కామాటిపుర పోలీసులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించారు.

# ప్రభుత్వ స్థలంలో మాజీ కార్పొరేటర్ నాలుగు అంతస్తుల భవనం!


- 329 సర్వే నంబర్‌లో 283 గజాల వ్యవహారం.. ప్రభుత్వ భూమి అంటూ నోటీసులు
- నోటీసుల తర్వాత రెవెన్యూ అధికారుల మౌనం.. పర్మిషన్ ఎవరు ఇచ్చారు? ముడుపుల ఆరోపణలపై విచారణ ఎప్పుడు?



**కుత్బుల్లాపూర్ : ఆగస్టు 19 (పీపుల్స్ న్యూస్)**
ప్రభుత్వ భూములను కాపాడాల్సిన రెవెన్యూ యంత్రాంగం వైఫల్యం మరోసారి చర్చనీయాంశంగా మారింది. గాజులరామారం డివిజన్ పరిధిలోని మహదేవపురం ప్రాంతంలో సర్వే నంబర్ 329లో 283 గజాల స్థలానికి సంబంధించిన వివాదం స్థానికంగా తీవ్ర చర్చకు దారితీస్తోంది. ఈ స్థలంలో మాజీ కార్పొరేటర్ నాలుగు అంతస్తుల భవనం నిర్మించిన వ్యవహారంపై అధికారులు స్పష్టత ఇవ్వాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.
స్థలానికి సంబంధించిన రెవెన్యూ రికార్డులను పరిశీలించిన అనంతరం ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ సంబంధిత వ్యక్తికి అధికారులు నోటీసులు జారీ చేసినట్లు స్థానికులు చెబుతున్నారు. అయితే నోటీసులు జారీ చేసిన తర్వాత కూడా నిర్మాణంపై తదుపరిచర్యలు తీసుకోకపోవడం ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది.

### ప్రభుత్వ భూమి అంటూ నోటీసులు.. నాలుగు అంతస్తుల నిర్మాణం ఎలా?

సర్వే నంబర్ 329లోని సంబంధిత భూమిపై గతంలో రెవెన్యూ రికార్డుల ఆధారంగా అభ్యంతరాలు, వివాదాలు ఉన్నట్లు



తెలుస్తోంది. ఈ నేపథ్యంలో 283 గజాల స్థలానికి సంబంధించి అధికారులు నోటీసులు జారీ చేసినట్లు సమాచారం.అయితే ప్రభుత్వ భూమి అని నోటీసులు ఇచ్చిన స్థలంలోనే నాలుగు అంతస్తుల భవనం నిర్మాణం జరిగే వరకు అధికారులు ఎందుకు అడ్డుకోలేదన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.
నిర్మాణం ప్రారంభమైన దశలో చర్యలు తీసుకోలేదా? నిర్మాణం ఒక్కో అంతస్తుగా పెరుగుతున్న విషయం అధికారుల దృష్టికి రాలేదా? భవనం నిర్మాణం పూర్తయ్యే దశకు చేరుకునే వరకు అధికారుల పర్యవేక్షణ ఎక్కడ? అనే ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి.

### నోటీసుల తర్వాత చర్యలు ఏమయ్యాయి?

రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేసిన తర్వాత సంబంధిత వ్యక్తి నుంచి వివరణ కోరినట్లు తెలుస్తోంది. అయితే ఆ నోటీసులకు సమాధానం ఇచ్చారా? సమాధానం ఇచ్చినట్లయితే అందులో ఏముంది? దానిపై రెవెన్యూ అధికారులు ఏ నిర్ణయం తీసుకున్నారు? అనే విషయాలపై స్పష్టత లేకపోవడం విమర్శలకు దారితీస్తోంది.ప్రభుత్వ భూమి అని నోటీసులు ఇచ్చిన తర్వాత కూడా స్థలాన్ని ఎందుకు స్వాధీనం చేసుకోలేదు? నిర్మాణంపైఎందుకుచర్యలుతీసుకోలేదు?స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

### "రెవెన్యూ అధికారులే పర్మిషన్ ఇచ్చారు" అనే ప్రచారం

మరోవైపు ఈ నిర్మాణానికి రెవెన్యూ అధికారులే అనుమతి ఇచ్చారనే ప్రచారం కూడా స్థానికంగా జరుగుతోంది. అయితే ఈ విషయంపై సంబంధిత అధికారులు అధికారికంగా స్పష్టత ఇవ్వాల్సి ఉంది.ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ నోటీసులు జారీ చేసిన అధికారులు అదే స్థలానికి నిర్మాణానికి అనుమతి ఇచ్చారా? ఒకవేళ అనుమతి ఉంటే ఏ నిబంధనల ప్రకారం ఇచ్చారు? ఎవరి సంతకంతో ఇచ్చారు? అనే ప్రశ్నలకు సమాధానం రావాల్సి ఉంది.భవన నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, భూమి హక్కు పత్రాలు, రెవెన్యూ రికార్డులు, నోటీసులు, స్థల పరిశీలన నివేదికలను పరిశీలిస్తే వాస్తవ పరిస్థితి స్పష్టమవుతుందని స్థానికులు అంటున్నారు.

### ముడుపుల ఆరోపణలపై ఉన్నతాధికారులు స్పందించాలి

ఇదిలా ఉండగా ఈ వ్యవహారంలో రెవెన్యూ అధికారులకు భారీ మొత్తంలో ముడుపులు అందాయనే గుసగుసలు స్థానికంగా వినిపిస్తున్నాయి. ముడుపులు అందడం వల్లే అధికారులు నిర్మాణంపై చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.అయితే ఈ ఆరోపణలకు ఇప్పటివరకు అధికారిక నిర్ధారణ లేదు. ఆరోపణల్లో వాస్తవం ఉందా? లేదా? అన్నది ఉన్నతస్థాయి విచారణలో తేలాల్సి ఉంది.
ఆరోపణలు అవాస్తవమైతే అధికారులు తమ చర్యల వివరాలను రికార్డులతో ప్రజలకు వెల్లడించాలి. ఆరోపణల్లో వాస్తవం ఉంటే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

### పక్కనే చర్యలు.. ఇక్కడ మాత్రం ఎందుకు మౌనం?

ఇదే ప్రాంతంలో ఇతర అక్రమ నిర్మాణాలపై అధికారులు చర్యలు తీసుకున్నప్పటికీ.. ప్రభుత్వ భూమిగా పేర్కొంటున్న 283 గజాల స్థలంలోని నాలుగు అంతస్తుల భవనంపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### చిన్న నిర్మాణాలపై చర్యలు.. పెద్ద నిర్మాణంపై మౌనం ఎందుకు?

అందరికీ ఒకే నిబంధన అమలు కావాల్సిన సమయంలో వ్యక్తి హోదా, పలుకుబడిని బట్టి అధికారుల వ్యవహారశైలి మారకూడదని స్థానికులు పేర్కొంటున్నారు.

### ఫొటోలో కనిపిస్తున్న భవనం ఇదేనా?

ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న నాలుగు అంతస్తుల భవనం ఫొటో స్థానికంగా చర్చకు దారితీస్తోంది. ఈ భవనం 283 గజాల స్థలంలోనే నిర్మిస్తున్నదా? నిర్మాణానికి చట్టబద్ధమైన అనుమతులు ఉన్నాయా? భూమి హక్కుకు సంబంధించిన పత్రాలు ఏమిటి? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

**ఫొటో క్యాప్షన్:**
సర్వే నంబర్ 329లో 283 గజాల స్థలానికి సంబంధించినదిగా పేర్కొంటున్న నిర్మాణంలో ఉన్న నాలుగు అంతస్తుల భవనం.

### 329 సర్వే నంబర్‌పై సమగ్ర సర్వే చేయాలి

సర్వే నంబర్ 329లో మొత్తం భూమిపై సమగ్ర సర్వే నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ భూమి ఎంత? ప్రైవేట్ భూమి ఎంత? ఎక్కడ ఆక్రమణలు ఉన్నాయి? ఎక్కడ నిర్మాణాలు జరిగాయి? ఏ నిర్మాణాలకు అనుమతులు ఉన్నాయి? అనే అంశాలను అధికారులు తేల్చాలని కోరుతున్నారు.సేత్వార్, పాత రెవెన్యూ రికార్డులు, భూమి హక్కు పత్రాలు, నోటీసులు, నిర్మాణ అనుమతులు, స్థల పరిశీలన




నివేదికలను సమగ్రంగా పరిశీలించి పూర్తి నివేదికను బహిర్గతం చేయాలని కోరుతున్నారు.

### అధికారుల నిర్లక్ష్యమా? లేక తెరవెనుక వ్యవహారమా?

ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన అధికారులు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటే.. ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడం ఎలా సాధ్యమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.
ప్రభుత్వ భూమి అని నోటీసులు ఇచ్చారు.. మరి చర్యలు ఎందుకు లేవు?నాలుగు అంతస్తుల భవనం నిర్మాణానికి అనుమతి ఎవరు ఇచ్చారు?

### నోటీసులకు వచ్చిన వివరణ ఏమిటి?

రెవెన్యూ అధికారులే పర్మిషన్ ఇచ్చారన్న ప్రచారంలో నిజమెంత?

### ముడుపుల ఆరోపణలపై విచారణ ఎప్పుడు?

ప్రభుత్వ స్థలం అయితే ఇప్పటివరకు ఎందుకు స్వాధీనం చేసుకోలేదు?ఈ ప్రశ్నలకు రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖల తాధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉంది.

### ఉన్నతస్థాయి విచారణకు స్థానికుల డిమాండ్

సర్వే నంబర్ 329లోని 283 గజాల స్థలంపై మాజీ కార్పొరేటర్ నిర్మించిన నాలుగు అంతస్తుల భవనం వ్యవహారాన్ని ఉన్నతాధికారులు ప్రత్యేకంగా పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు.రెవెన్యూ, జీహెచ్ఎంసీ, పట్టణ ప్రణాళిక శాఖల అధికారులు సంయుక్తంగా స్థల పరిశీలన నిర్వహించి భూమి స్వరూపం, నిర్మాణ అనుమతులు, నోటీసులు, ఇప్పటివరకు తీసుకున్న చర్యలపై సమగ్ర నివేదిక రూపొందించాలని డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వ భూమి అయితే ప్రభుత్వానిదే.. ఆక్రమణ జరిగితే స్వాధీనం చేసుకోవాల్సిందే.. నిర్మాణం నిబంధనలకు విరుద్ధమైతే చర్యలు తీసుకోవాల్సిందే.329 సర్వే నంబర్‌లో 283 గజాల వ్యవహారంపై నోటీసులతోనే ఫైల్ మూసేస్తారా? లేక ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకుని బాధ్యులపై చర్యలు తీసుకుంటారా?ఇప్పుడు మహదేవపురం ప్రజలు ఎదురుచూస్తున్న సమాధానం ఇదే.

# దశదిన కార్యక్రమంలో పాల్గొన్న దైద రవీందర్





**/రామన్నపేట ఆగస్టు 19:**
కేతేపల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన యాదవ సంఘం అధ్యక్షుడు మునగ లింగమల్లు తండ్రి అయిన మునగ కోటయ్య ఇటీవల మరణించగా వారి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన
దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి
గార్లపాటి రవీందర్ రెడ్డి నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మరియు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ కుటుంబానికి ఆర్థిక సహాయం



**తుర్కపల్లి, ఆగస్టు 19:** తుర్కపల్లి మండలానికి చెందిన సాక్షి రిపోర్టర్ దుగ్యాల రవికుమార్ ఇటీవల అకస్మాత్తుగా మృతి చెందడంతో మండల జర్నలిస్టు మిత్రులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. బుధవారం ఆయన నివాసానికి వెళ్లిన తోటి జర్నలిస్టులు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ.. రవికుమార్ ఆకస్మిక మరణం జర్నలిస్టు వర్గానికి తీరని లోటని, ఎప్పుడూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే వ్యక్తిగా ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. తోటి జర్నలిస్టుగా ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు.వారి కుటుంబానికి జర్నలిస్టు మిత్రులుగా తమ వంతు అండగా నిలవాలని నిర్ణయించుకుని ఆర్థిక సహాయాన్ని అందజేశారు. భవిష్యత్తులో కూడా కుటుంబానికి తమ సహాయ సహకారాలు కొనసాగిస్తామని, ఏ కష్టంలోనైనా కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని తెలిపారు. వారి కుటుంబానికి మానసికంగా, ఆర్థికంగా అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని జర్నలిస్టులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆకుల శ్రీనివాస్, జివిలికపల్లి ఆంజనేయులు, భాస్కరుని సూర్యం రాజు, కర్రే రాజ్‌కుమార్, చాంద్ పాషా, కొండల్, స్వామి, ఇంద్రయ్య, నాగరాజు, బురాన్, పుట్ట ఆంజనేయులు, మహేష్, హరిబాబు, శివ, ఉపేందర్ గౌడ్, ఆకుల రాజ్‌కుమార్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సన్న వడ్లు యాప్ లో నమోదు చేసుకోవాలి.. వ్యవసాయ అధికారిని పద్మజ



**రాజపేట ఆగస్టు 19** రాజాపేట: వాన కాలం లో రైతులు నాటు పెట్టిన సన్నవడ్లు ఏడు రకాలు సీడ్ డీటెయిల్స్ యాప్ లో నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారిని పద్మజ బుధవారం కోరారు. సాంబ మసూరి, హెచ్ఎంటి సోన, జైశ్రీరామ్, కేఎన్ఎం 1638, కేఎన్ఎం 7715, ఆర్ ఎన్ ఆర్ 1548 తెలంగాణ సోన, డబ్ల్యూ జి ఎల్ 44 సిద్ధి ఏడు రకాల విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు వెంటనే ఆయా డీలర్ల వద్ద సీడ్ డీటెయిల్స్ యాప్ లో నమోదు చేసుకోవాలని కోరారు. చేసుకున్న వారికి 500 బోనస్ తో పాటు అమ్ముకునేటప్పుడు ఎలాంటి ఇబ్బందులు తలెత్తవన్నారు. ఇతర ప్రాంతాల్లో కొనుగోలు చేసిన రైతులు వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద ఒరిజినల్ బిల్లులతో నమోదు చేసుకోవాలని, మండలంలో కొనుగోలు చేసిన రైతులు ఆయా షాపుల యజమానుల వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు.

# తొలి టెస్టులో లంక చిత్తు..



### 165 రన్స్ తేడాతో భారత్ ఘనవిజయం
### 10 వికెట్లతో చెలరేగిన మానవ్ సుతార్
### సిరీస్ లో 1-0 ఆధిక్యంలో టీమ్ ఇండియా

గాలే వేదికగా శ్రీలంకతో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో టీమ్ ఇండియా చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. దేశానికి ఇది ల్యాండ్‌మార్క్ 600వ టెస్ట్ మ్యాచ్ కాగా, శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలోని భారత జట్టు 165 పరుగుల తేడాతో లంకను చిత్తు చేసి రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. డబ్ల్యూటీసీ (ఔజ) ఫైనల్ రేసులో అత్యంత కీలకమైన ఈ పోరులో యంగ్ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ మానవ్ సుతార్ మ్యాచ్ మొత్తంలో 10 వికెట్లు పడగొట్టి విజయకేతనం ఎగురవేశాడు. 372 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక, బుధవారం ఐదో రోజు పోస్ట్ లంచ్ సెషన్‌లో 77.4 ఓవర్లలో 206 పరుగులకే కుప్పకూలింది. తొలి ఇన్నింగ్స్ సెంచరీ హీరో సోనాల్ దినుష (84) మరోసారి టాప్ స్కోరర్ గా నిలిచాడు. రెండో టెస్టు కొలంబోలో ఈనెల 23 నుంచి జరుగుతుంది. రెండో ఇన్నింగ్స్‌లో 24 ఏళ్ల మానవ్ సుతార్ అద్భుతమైన స్పిన్ బౌలింగ్‌తో లంక వెన్నువిరిచాడు. కేవలం 55 రన్స్ మాత్రమే ఇచ్చి ఏకంగా 6 వికెట్లు పడగొట్టి తన తొలి 5 వికెట్ల ఘనతను అందుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో తీసిన 4 వికెట్లతో కలిపి మ్యాచ్‌లో మొత్తం 10 వికెట్లు ఖాతాలో వేసుకున్నాడు. సీనియర్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా 2/16 తో అద్భుత సహకారం అందించగా, పేసర్లు మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ చెరో వికెట్ దక్కించుకున్నారు. దినేష్ చండిమాల్ కంకషన్ కారణంగా వైదొలగడం, అతడి స్థానంలో వచ్చిన పసిందు సూరియబండార గోల్డెన్ డకౌట్ అవ్వడం లంకను కోలుకోలేని దెబ్బతీసింది. కెప్టెన్ ధనంజయ డి సిల్వా, సోనాల్ దినుష కాసేపు పోరాడినా భారత స్పిన్ దాడిని తట్టుకోలేకపోయారు.అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇండియా, సాయి సుదర్శన్ స్థానంలో నంబర్ 3 లో వచ్చిన దేవదత్ పడిక్కల్ క్లాసిక్ సెంచరీ (167) తో తొలి ఇన్నింగ్స్‌లో 462 పరుగులు సాధించింది. కేఎల్ రాహుల్ (82), ధ్రువ్ జురెల్ (51) కీలక ఇన్నింగ్స్ ఆడారు. అనంతరం శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో సోనాల్ దినుష సెంచరీ, నిరోషన్ డిక్వెల్లా (80) పోరాటంతో 284 రన్స్ చేయగా, ఇండియాకు 178 పరుగుల భారీ లీడ్ లభించింది.రెండో ఇన్నింగ్స్‌లో ఇండియా 193 పరుగులకు ఆలౌట్ అయింది. రిషభ్ పంత్ కేవలం 53 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించి, టెస్ట్ క్రికెట్ చరిత్రలో వేగంగా 100 సిక్సర్లు కొట్టిన తొలి భారతీయ బ్యాటర్‌గా రికార్డు సృష్టించాడు. పడిక్కల్ 44, రాహుల్ 35 రన్స్ చేసి సహకరించారు. గాలేలో అత్యధిక విజయవంతమైన ఛేజ్ 344 మాత్రమే కాగా, 372 రన్స్ ఛేజింగ్‌లో లంక ఏ దశలోనూ విజయం వైపు సాగలేకపోయింది. చారిత్రక 600వ టెస్టులో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన గిల్ సేన డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో కీలకమైన ఆధిక్యాన్ని దక్కించుకుంది.కాగా శ్రీలంకతో జరిగిన తొలి టెస్టులో 165 పరుగుల తేడాతో ఘన విజయం సాధించినప్పటికీ భారత్ వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో బంగ్లాదేశ్ తర్వాతి స్థానంలోనే కొనసాగుతోంది. ఈ మ్యాచ్ ఫలితం అనంతరం భారత్ పాయింట్ పర్సంటేజీ పెరిగింది. కానీ టేబుల్‌లో పొజిషన్‌లలో మాత్రం ఎలాంటి తేడా లేదు. ప్రస్తుతం టీమ్‌ఇండియా 53.33 పర్సంటేజీతో ఐదో స్థానంలో ఉంది. తాజా మ్యాచ్ ఫలితం పట్టికలో ఏ జట్టు స్థానాన్ని కూడా ప్రభావితం చేయలేదు. అయితే భారత్ పర్సంటేజీ మాత్రం 48.15 నుంచి 53.33కు పెరిగింది.

అదే సమయంలో శ్రీలంక 41 నుంచి 33.33 శాతానికి పడిపోయింది. ప్రస్తుతం భారత్ ఐదో ప్లేస్‌లో ఉండగా, శ్రీలంక ఆరో స్థానంలో కొనసాగుతోంది. మరోవైపు, బంగ్లాదేశ్ మాత్రం భారత్ కంటే మెరుగైన ప్లేస్‌లో ఉంది. ఆ జట్టు రీసెంట్‌గా ఆస్ట్రేలియాపై సాధించిన విజయమే అందుకు కారణం. బంగ్లా ప్రస్తుతం 66.67 పాయింట్ పర్సంటేజీతో నాలుగో స్థానంలో ఉంది. ఇక ఈ పాయింట్ల పట్టికలో ఆస్ట్రేలియా 77.78 శాతంతో టాప్‌లో ఉంది. సౌతాఫ్రికా 75 శాతంతో రెండో స్థానంలో ఉంది. ప్రస్తుత డబ్ల్యూటీసీ సైకిల్‌లో టీమ్‌ఇండియా ఇప్పటిదాకా 10 మ్యాచ్‌లు ఆడగా, అందులో ఐదింట నెగ్గింది. మరో నాలుగు టెస్టుల్లో ఓడిపోగా, ఒకటి డ్రా చేసుకుంది. ఈ సైకిల్‌లో భారత్ ఇంకా ఎనిమిది టెస్టు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఫైనల్ చేరుకోవాలంటే ఇకపై గిల్ సేన ఆడనున్న ప్రతీ టెస్టు కీలకం అనే చెప్పాలి. ఈ సిరీస్‌లో భారత్ తమ తదుపరి మ్యాచ్ ఈనెల 23న కొలంబో వేదికగా ఆడనుంది. ఈ పర్యటన తర్వాత టీమ్‌ఇండియా ఈ ఏడాది నవంబర్‌లో న్యూజిలాండ్ వెళ్లాల్సి ఉంది. అక్కడ ఆతిథ్య జట్టుతో భారత్ రెండు మ్యాచ్‌ల సిరీస్ ఆడాల్సి ఉంటుంది. ఆ తర్వాత సొంత గడ్డపై ఆస్ట్రేలియాతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో పోటీపడాల్సి ఉంది. ఈ సిరీస్ 2027 ఫిబ్రవరిలో ఉండే అవకాశం ఉంది. ఆసీస్‌పై బంగ్లాదేశ్ విజయం సాధించడంతో డబ్ల్యూటీసీ ఫైనల్‌కు అర్హత సాధించాలంటే భారత్‌కు ఇకపై ఆడనున్న ప్రతి టెస్టు నెగ్గాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకవేళ ఎనిమిదింట్లో ఏడు నెగ్గి ఒకటి ఓడిపోతే అప్పుడు భారత్ 68.52 పర్సంటేజీతో ఉంటుంది. అదే ఆరు టెస్టుల్లో విజయం సాధించి రెండు మ్యాచ్‌ల్లో పరాజయం పాలైతే పాయింట్ పర్సంటేజీ 62.96 గా ఉంటుంది. భారత జట్టుకు ఎటువంటి పెనాల్టీ పాయింట్లు విధించకపోతేనే ఈ పరిస్థితులు సాధ్యమవుతాయి. కాబట్టి, శుభ్‌మన్ గిల్ నాయకత్వంలోని టీమ్‌ఇండియా రాబోయే సిరీస్‌ల్లో పొరపాట్లకు ఏమాత్రం తావు లేకుండా ఆడాల్సి ఉంటుంది.

# టీమిండియా మైండ్ గేమ్ అదుర్స్!

శ్రీలంకతో గాలే వేదికగా జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్ ఐదో రోజు ఆటలో టీమ్ ఇండియా యంగ్ ఓపెనర్ యశస్వి జైస్వాల్ తన మైండ్ గేమ్‌తో లంక వికెట్ కీపర్ బ్యాటర్ నిరోషన్ డిక్వెల్లాను బోల్తా కొట్టించాడు. బ్యాటింగ్ చేస్తున్న డిక్వెల్లాను క్లోజ్ ఫీల్డింగ్ లో ఉన్న జైస్వాల్ మాటలతో రెచ్చగొట్టి పెద్ద షాట్ ఆడేలా టెంప్ట్ చేశాడు. జైస్వాల్ వేసిన ఈ మైండ్ ట్రాప్ లో పడిన డిక్వెల్లా ఆ మరుసటి బంతికే భారీ షాట్ ఆడబోయి వికెట్ పారేసుకున్నాడు.డిక్వెల్లా క్రీజులో ఉన్నప్పుడు జైస్వాల్ దగ్గరగా వచ్చి మాటల యుద్ధం స్టార్ట్ చేశాడు. “కమాన్ యార్, ఫస్ట్ ఇన్నింగ్స్ లో ఎన్నో షాట్లు ఆడావు కదా, ఇప్పుడు ఏదైనా చూపించు. డీప్ స్క్వేర్ లెగ్ వైపు సిక్స్ కొట్టు” అని జైస్వాల్ రెచ్చగొట్టాడు. దీనికి డిక్వెల్లా రియాక్ట్ అవుతూ, “ఇప్పుడు అవసరం లేదు, నన్ను ఐపీఎల్ కు తీసుకెళ్లు, అప్పుడు సిక్స్ కొట్టి చూపిస్తా” అని బదులిచ్చాడు. వెంటనే జైస్వాల్ స్పందిస్తూ “తప్పకుండా తీసుకెళ్తాం, నువ్వు ఒక్క సిక్సర్ కొట్టు, నిన్ను ఐపీఎల్ కు తీసుకెళ్లే బాధ్యత నాది” అని ఊరించాడు. ఈ మాటలతో ఏకాగ్రత కోల్పోయిన డిక్వెల్లా భారీ షాట్ కొట్టాలనే తొందరపాటులో పడ్డాడు. పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ వరుసగా సంధించిన షార్ట్ పిచ్ బౌన్సర్లలో ఒకదానిని ఆడే క్రమంలో బంతి ఎడ్జ్ తీసుకుని వికెట్ కీపర్ చేతికి చిక్కింది. దాంతో లంక కీలక వికెట్ కోల్పోయింది. జైస్వాల్ తెలివిగా ఆడిన మైండ్ గేమ్ ఇండియాకు ఒక క్రూషియల్ బ్రేక్ త్రూ అందించింది. గాలే వేదికగా శ్రీలంకతో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో టీమ్ ఇండియా చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. భారత్ కు ఇది ల్యాండ్‌మార్క్ 600వ టెస్ట్ మ్యాచ్ కాగా, శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలోని భారత జట్టు 165 పరుగుల తేడాతో లంకను చిత్తు చేసి రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. డబ్ల్యూటీసీ ఫైనల్ రేసులో అత్యంత కీలకమైన ఈ పోరులో యంగ్ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ మానవ్ సుతార్ మ్యాచ్ మొత్తంలో 10 వికెట్లు పడగొట్టి విజయకేతనం ఎగురవేశాడు. 372 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక, బుధవారం ఐదో రోజు పోస్ట్ లంచ్ సెషన్‌లో 77.4 ఓవర్లలో 206 పరుగులకే కుప్పకూలింది. తొలి ఇన్నింగ్స్ సెంచరీ హీరో సోనాల్ దినుష (84) మరోసారి టాప్ స్కోరర్ గా నిలిచాడు.

## రవీంద్ర జడేజా

శ్రీలంకతో గాలే అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన జడేజా, టెస్టుల్లో 350 వికెట్ల మైలురాయిని చేరుకున్నాడు. ప్రస్తుతం ఐసీసీ పురుషుల టెస్ట్ ఆల్ రౌండర్ల ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్న జడేజా, మూడో రోజు ఆటలో లంక బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టి ఈ అరుదైన ఫీట్‌ను అందుకున్నాడు. రెండు టెస్టుల సిరీస్‌లో భాగంగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో మూడో రోజు సోమవారం ఉదయం సెషన్‌లో శ్రీలంక టెస్ట్ కెప్టెన్ ధనంజయ డి సిల్వాను ఔట్ చేయడం ద్వారా జడేజా తన వికెట్ల ఖాతాను తెరిచాడు. అనంతరం మూడో సెషన్‌లో కేశర నువాంత వికెట్‌ను పడగొట్టి తన టెస్ట్ కెరీర్‌లో 350 వికెట్ల మైలురాయిని లాంఛనంగా అధిగమించాడు. 2012లో టీమిండియా తరఫున టెస్టుల్లో అరంగేట్రం చేసిన జడేజా, గాలేలో తన 90వ టెస్ట్ మ్యాచ్ ఆడుతూ ఈ ఘనత సాధించడం విశేషం. టెస్ట్ క్రికెట్ చరిత్రలో భారత్ తరఫున 350 లేదా అంతకంటే ఎక్కువ వికెట్లు పడగొట్టిన

# నకిలీ వాట్సాప్ ప్రొఫైల్‌తో రూ.1 కోటి మోసం

● 10 రోజుల్లోనే డబ్బు పునరుద్ధరణ











**సైబరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో ఆగస్టు 19 (పీపుల్స్ న్యూస్)** వాట్సాప్‌లో యజమాని పేరుతో నకిలీ ప్రొఫైల్ సృష్టించి రూ.1 కోటి సైబర్ మోసానికి పాల్పడిన కేసులో ఓ వ్యక్తిని సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపినవివరాలప్రకారం.ఉత్తరప్రదేశ్‌లోని లక్నోకు చెందిన దీపక్ కుమార్ (37) ను దీపక్ కుమార్ వాటర్-ప్లాంట్ వ్యాపారం నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్ మాట్లాడుతూ, ఈ నెల4న ఒక చీరల రిటైల్ సంస్థలో పనిచేస్తున్న అకౌంటెంట్‌కు సంస్థ యజమాని పేరుతో రూపొందించిన నకిలీ వాట్సాప్ ప్రొఫైల్ నుంచి ఆర్థిక లావాదేవీకి సంబంధించిన సందేశం వచ్చిందని తెలిపారు. ఆ సందేశం సంస్థ యజమానే పంపారని నమ్మిన అకౌంటెంట్, సంస్థకు చెందిన కరూర్ వైశ్య బ్యాంక్ ఖాతా నుంచి రూ.1,00,00,000/-ను ఇండస్‌ఇండ్ బ్యాంక్ ఖాతాకు బదిలీ చేశారని చెప్పారు.ఫిర్యాదు అందిన వెంటనే సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు రంగంలోకి దిగి దర్యాప్తు ప్రారంభించారని సీపీ తెలిపారు. దర్యాప్తులో మోసపూరితంగా బదిలీ అయిన మొత్తం రాయల్మోడ్ ప్రైవేటులిమిటెడ్ పేరుతో నిర్వహిస్తున్న కార్పొరేట్ కరెంట్ ఖాతా ద్వారా మళ్లించబడినట్లు గుర్తించామని తెలిపారు. ఈ ఖాతాను మోసపూరితంగా వచ్చిన నిధులను తరలించేందుకు లిమ్యూల్ అకౌంట్‌లిగా ఉపయోగిస్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైందని చెప్పారు.బ్యాంకు లావాదేవీలు, నిధుల కదలిక మరియు ఇతర దర్యాప్తు ఆధారాలను విశ్లేషించి నిందితుడి ఆచూకీని గుర్తించామని సీపీ తెలిపారు. దీపక్ కుమార్‌ను లక్నో, ఉత్తరప్రదేశ్‌లో ఈ నెల8న అరెస్ట్ చేశామని చెప్పారు. అనంతరం అతడిని లక్నోలోని సంబంధిత న్యాయస్థానంలో హాజరుపరచి ట్రాన్సిట్ రిమాండ్ పొందామని, ఆ తర్వాత నిందితుడిని సైబరాబాద్‌కు తీసుకువచ్చి కూకట్‌పల్లిలోని ×శ అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచామని తెలిపారు. న్యాయస్థానం నిందితుడిని జ్యుడీషియల్ కస్టడీకి రిమాండ్ చేసిందని వివరించారు.పోలీసుల వేగవంతమైన చర్యలు మరియు న్యాయస్థానం సకాలంలో జోక్యం చేసుకోవడం వల్ల మోసపోయిన రూ.1 కోటిని సురక్షితం చేయగలిగామని సీపీ తెలిపారు. రంగారెడ్డి ౹ాణజీ మార్గదర్శకత్వంలో, కూకట్‌పల్లిలోని గౌరవనీయ × అదనపు జూనియర్ సివిల్ జడ్జి-కమ్-×శ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్, రంగారెడ్డి వారు మోసపోయిన మొత్తాన్ని సురక్షితం చేసి పునరుద్ధరించేందుకు అవసరమైన ఉత్తర్వులను ఒక్క రోజులోనే జారీ చేశారని చెప్పారు.దీంతో ఈ నెల14న, ఘటన జరిగిన 10 రోజుల్లోనే మోసపోయిన మొత్తం రూ.1 కోటిని బాధితుడికి పూర్తిగా పునరుద్ధరించామని, ఈ మొత్తం పునరుద్ధరణ చట్టబద్ధమైన న్యాయ ప్రక్రియకు అనుగుణంగా జరిగిందని సీపీ తెలిపారు.ఎన్సీఆర్పీద్వారా నిర్వహించిన తదుపరి విశ్లేషణలో నిందితుడి బ్యాంకు ఖాతాకు ఇతర రాష్ట్రాల్లో నమోదైన సైబర్ క్రైమ్ కేసులతో సంబంధాలు ఉన్నట్లు గుర్తించామని సీపీ తెలిపారు. ఈ కేసులో మిగిలిన నిందితులను గుర్తించడం, వారి పాత్రలను నిర్ధారించడం మరియు పూర్తి మనీ ట్రయిల్‌ను గుర్తించేందుకు దర్యాప్తు కొనసాగుతోందని చెప్పారు.ఈ కేసును ఇన్‌స్పెక్టర్ ఎ. మన్మోహన్, ఎస్ఐ శ్రీనివాసులు మరియు వారి బృందం దర్యాప్తు చేశారు. సైబర్ క్రైమ్స్, సైబరాబాద్ డీసీపీ కె. పుష్ప, మార్గదర్శకత్వంలో, సైబర్ క్రైమ్స్, సైబరాబాద్ ఏసీపీ ఎ. రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో దర్యాప్తు కొనసాగింది. సైబరాబాద్ పోలీసుల సూచనలుఅధిక మొత్తంలో డబ్బు బదిలీ చేయాలని వచ్చే ప్రతి ఆర్థిక అభ్యర్థనను డబ్బు పంపే ముందు ప్రత్యామ్నాయ కమ్యూనికేషన్ మార్గం ద్వారా తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని సూచించారు.వాట్సాప్ సందేశాలు, ప్రొఫైల్ ఫొటోలు లేదా డిస్‌ప్లే నేమ్‌ను మాత్రమే ఆధారంగా చేసుకుని ఆర్థిక అభ్యర్థన చేస్తున్న వ్యక్తి గుర్తింపును నిర్ధారించకూడదని తెలిపారు.వాట్సాప్ లేదా ఇతర మెసేజింగ్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా వచ్చే తెలియని ఎపీకె ఫైళ్లు లేదా అనుమానాస్పద అప్లికేషన్లను ఇన్‌స్టాల్ చేయకూడదని సూచించారు.సైబర్ ఆర్థిక మోసానికి గురైన వెంటనే 1930కు కాల్ చేయాలని లేదా ఎన్సీఆర్పీద్వారా ఫిర్యాదు చేయాలని తెలిపారు. వెంటనే ఫిర్యాదు చేయడం ద్వారా మోసపోయిన నిధులను త్వరగా సురక్షితం చేసే అవకాశం ఉంటుందని చెప్పారు.ప్రత్యేకంగా డిజిటల్ కమ్యూనికేషన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా వచ్చే అసాధారణమైన లేదా అత్యవసరమైన డబ్బు బదిలీ అభ్యర్థనల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, డబ్బు బదిలీ చేసే ముందు సంబంధిత వ్యక్తిని స్వతంత్రంగా ధృవీకరించుకోవాలనిలి సీపీ సూచించారు.

గురువారం, ఆగస్టు 20, 2026 | పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 12



# అనుకున్న సమయానికే స్పిరిట్ విడుదల

**- వాయిదా వార్తలను ఖండించిన టీమ్**

ప్రభాస్ కథానాయకుడిగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందుతున్న హైఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ 'స్పిరిట్' సినిమా వాయిదా పడనుందంటూ కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. తాజాగా వాటిపై టీమ్ స్పందించింది. అనుకున్న సమయానికే సినిమా విడుదలవుతుందని స్పష్టం చేసింది. ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 5న విడుదల చేయనున్నట్లు ఇటీవల ప్రకటించారు. అయితే అదే సమయానికి సల్మాన్ ఖాన్ – వంశీ పైడిపల్లి కాంబోలో రానున్న సినిమా కూడా ఉండడంతో స్పిరిట్ విడుదల వాయిదా పడుతుందంటూ ప్రచారం మొదలైంది. 'స్పిరిట్' షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా పెండింగ్‌లో ఉన్నాయనేది ఆ వార్తల సారాంశం. తాజాగా వీటిపై టీమ్ స్పందించింది. 'స్పిరిట్ విడుదలకు సంబంధించి ఎలాంటి మార్పూ లేదు. మేం కచ్చితంగా ప్రణాళిక ప్రకారమే ముందుకు వెళ్తున్నాం. ఈ చిత్రాన్ని మార్చి 5, 2027న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నాం' అని క్లారిటీ ఇచ్చింది. ఈ మూవీలో ప్రభాస్ పోలీస్ ఆఫీసర్‌గా నటించనున్నారు. పోలీసు కథతో పాటు, మాఫియా నేపథ్యాన్ని కూడా 'స్పిరిట్'లో సందీప్ చూపించబోతున్నారట. త్రిప్తి దిమ్రి కథానాయిక. బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్, సీనియర్ నటి కాంచన తదితరులు నటిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా తొమ్మిది భాషల్లో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు.

# వియత్నాం టూర్‌లో సమంత, రాజ్ నిడుమోరు

**టాలీవుడ్ స్టార్ నటి సమంత ప్రస్తుతం వియత్నాంలో తన భర్త, ప్రముఖ దర్శక-నిర్మాత రాజ్ నిడిమోరు తో కలిసి బేబీమూన్‌ను ఎంజాయ్ చేస్తున్నారు. త్వరలోనే తాము మొదటి బిడ్డకు స్వాగతం పలకబోతున్న నేపథ్యంలో, ఈ ప్రత్యేకమైన క్షణాలను ఆస్వాదించేందుకు ఈ క్యూట్ కపుల్ వియత్నాం వెకేషన్‌కు వెళ్లారు.అక్కడి సుందరమైన ప్రదేశాలను చుట్టేయడంతో పాటు, పలు రకాల ఫన్ యాక్టివిటీస్‌లో సమంత ఉత్సాహంగా పాల్గొన్నారు. అలాగే అక్కడి ప్రత్యేకమైన స్థానిక ఫుడ్‌ను టేస్ట్ చేస్తూ ఎంజాయ్ చేసిన వీడియోలు, ఫోటోలను ఆమె సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ప్రస్తుతం ఈ బేబీమూన్ పిక్స్ మరియు వీడియోలు నెట్టింట వైరల్ అవుతుండగా, టాలీవుడ్ ప్రముఖులు, అభిమానులు ఈ దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.**



# 24న మహాకాళి ఫస్ట్ గ్లింప్స్



పాన్ ఇండియా స్థాయిలో సంచలనాలు సృష్టించిన 'హనుమాన్' చిత్రంతో 'ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్'కు శ్రీకారం చుట్టిన టాలెంటెడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ, ఇప్పుడు మరో భారీ విజువల్ వండర్‌కు సిద్ధమయ్యారు. పీవీసీయూ నుంచి వస్తున్న తన తదుపరి భారీ చిత్రం 'మహాకాళి' చిత్రానికి సంబంధించిన అధికారిక ప్రకటనను తాజాగా వెల్లడించారు మేకర్స్. 'ది ఎండ్ బిగిన్స్' అనే శక్తివంతమైన ట్యాగ్‌లైన్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాకు సంబంధించి ఆగస్టు 24న ఫస్ట్ గ్లింప్స్ విడుదల చేయబోతున్నట్లు ప్రశాంత్ వర్మ ప్రకటించాడు. ఇక ఈ చిత్రానికి ప్రశాంత్ వర్మ సృష్టికర్తగా వ్యవహరిస్తుం డగా, పూజ కొల్లూరు దర్శకత్వం వహిస్తున్నారు. ఆర్కే దుగ్గల్ సమర్పణలో రివాజ్ దుగ్గల్ ఈ చిత్రాన్ని ఆర్కేడీ స్టూడియోస్ బ్యానర్‌పై అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ ప్రముఖ నటుడు అక్షయ్ ఖన్నా కీలక పాత్రలో నటిస్తుండగా, భూమి శెట్టి ప్రధాన టైటిల్ పాత్రలో కనిపించనున్నారు. వీరితో పాటు శ్రీయారెడ్డి, రోహిత్ సరాఫ్, ఖుష్బూ సుందర్, రాజేష్ బేడి, పోసాని మురళీ శర్మ, నాజర్, రజత్ కపూర్ వంటి ప్రముఖ తారాగణం ఈ చిత్రంలో ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. మైథలాజికల్ సూపర్‌హీరో జోనర్‌లో వస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. సురేశ్ రఘు సినిమాటోగ్రఫీ అందించగా, శ్రీనాగేంద్ర ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. హనుమాన్ సినిమాతో సూపర్‌హీరో కాన్సెప్ట్‌ను పరిచయం చేసిన ప్రశాంత్ వర్మ, 'మహాకాళి'తో ఏ స్థాయి విజువల్ ట్రీట్ ఇస్తారోనని సినీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




# టాక్సిక్ .. పెద్దల సినిమా మాత్రమే

**- పిల్లలు చూడొద్దన్న నటుడు యశ్**

సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తోన్న చిత్రం 'టాక్సిక్ యశ్ ప్రధానపాత్రలో గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కింది. ఈ సినిమా ఆగస్టు 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ సినిమా గురించి యశ్ మాట్లాడుతూ ఇది కేవలం పెద్దవాళ్ల సినిమా అని స్పష్టం చేశారు. పిల్లలు ఈ సినిమా చూడొద్దు. ఇది పెద్దల కోసం మాత్రమే తీశాం. ఈ విషయాన్ని మరోసారి స్పష్టం చేస్తున్నాను. పెద్దలకు తప్పొప్పులు తెలుసు. వాళ్లు ఈ సినిమా నుంచి ఏం నేర్చుకోవాలో నిర్ణయించుకుంటారు. జీవితంలో ఏం చేయాలి, ఏం చేయకూడదనే విచక్షణ వారికి ఉంటుంది. అందుకే వాళ్ల కోసమే చాలా నిజాయతీగా ఈ చిత్రం రూపొందించాం' అని చెప్పారు. ఇందులోని అశ్లీల సన్నివేశాల గురించి యశ్ మాట్లాడారు. విమర్శలను తోసిపుచ్చారు. 'ఈ చిత్రం మిమ్మల్ని ఆలోచింపచేస్తుంది. కథ నిర్దిష్టమైన దిశకు చేరుకోవాలంటే ప్రతి పాత్రలోని వేర్వేరు పొరలను ఆవిష్కరించడం చాలా ముఖ్యం. ట్రైలర్, పాటలపై ఎన్నో విమర్శలు వచ్చాయి. అవి కేవలం రెండు పాత్రల మధ్య ప్రేమను ఆవిష్కరించే సన్నివేశాలు మాత్రమే. వాటిని అలా మాత్రమే చూడండి. గీతూ మోహన్‌దాస్ ఒక దర్శకురాలు.. మహిళలకు కూడా భావోద్వేగాలు పంచుకునే హక్కు ఉంటుంది. కేవలం పబ్లిసిటీ కోసం కాకుండా, కథలోని ప్రాధాన్యతను బట్టే ఆయా సన్నివేశాలు చిత్రీకరించాం' అని యశ్ అన్నారు.

# రాకాలో హాలీవుడ్ నటుడు విల్‌స్మిత్



అగ్ర నటుడు అల్లు అర్జున్ హీరోగా, కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ తెరకెక్కిస్తోన్న భారీ బ్జడెట్ మూవీ 'రాకా'. హాలీవుడ్ నటుడు విల్‌స్మిత్ ఈ సినిమాలో ఓ కీలక పాత్ర పోషించనున్నట్లు సమాచారం. ఈ విషయంపై మేకర్స్ గతేడాది నుంచి చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. త్వరలో దీనికి సంబంధించిన షూటింగ్ ప్రారంభం కానుందని సన్నిహిత వర్గాలు తెలిపాయి. అలాగే, షారుక్ ఖాన్ కూడా 'రాకా'లో భాగమేనని టాక్. విల్ స్మిత్, షారుక్, అల్లు అర్జున్ ఒకే ఫ్రేమ్‌లో వస్తే 'రాకా' భారీ సెన్సేషన్ మూవీ కావడం ఖాయమే. అయితే.. దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. ఈ సినిమాలో అల్లు అర్జున్‌కు జోడీగా దీపికా పదుకొణె నటిస్తోన్న విషయం తెలిసిందే. ఇందులో నలుగురు హీరోయిన్స్ ఉంటారని జోరుగా ప్రచారం జరుగుతోంది. జాన్వీ కపూర్, రష్మిక పేర్లు కూడా ఇటీవల తెరపైకి వచ్చాయి. దీనిపై టీమ్ స్పందించాల్సి ఉంది. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రాన్ని పలు భాషల్లో 2027లో విడుదల చేయనున్నారు.

# ఓటిటిలోకి శ్రీనివాస మంగాపురం

తెలుగు సినీ పరిశ్రమలోకి సూపర్ స్టార్ కృష్ణ మూడో తరానికి చెందిన వారసుడిగా ఘనంగా అడుగుపెట్టారు జయకృష్ణ ఘట్టమనేని. దివంగత నటుడు రమేష్ బాబు తనయుడైన జయకృష్ణ హీరోగా, బాలీవుడ్ సీనియర్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడానీ నూతన నాయికగా టాలీవుడ్‌కు పరిచయమైన తాజా చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. వైవిధ్యమైన చిత్రాల దర్శకుడు అజయ్ భూపతి తెరకెక్కించిన ఈ రొమాంటిక్ యాక్షన్ అండ్ రస్టిక్ డ్రామా ఇటీవలే థియేటర్లలో విడుదలై విజయవంతంగా ప్రదర్శించ బడుతోంది. అయితే ఈ సినిమా వచ్చి 20 రోజులు కూడా కాకముందే సినిమా ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకున్నారు మేకర్స్. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియో ద్వారా ఆగస్టు 20 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు అధికారిక ప్రకటన వెలువడింది. ఈ చిత్రంలో సీనియర్ నటుడు మోహన్ బాబు అత్యంత కీలకమైన పాత్రలో నటించగా, కోలీవుడ్ మ్యూజిక్ సెన్సేషన్ జి.వి. ప్రకాష్ కుమార్ అందించిన సంగీతం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. చందమామ కథలు బ్యానర్‌పై పి. కిరణ్ ఈ చిత్రాన్ని నిర్మించగా, ప్రతిష్టాత్మక వైజయంతి మూవీస్ సంస్థ సమర్పించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. తిరుపతి నేపథ్యంతో ఈ కథ సాగుతుంది. నగరంలో అడుగుపెట్టిన యువకుడు శ్రీను (జయకృష్ణ) .. అక్కడి పవర్ ఫుల్ వ్యక్తి పెద్దిరెడ్డి (శ్యామ్) గారాల కూతురు మంగ (రాషా తడాని)ని మొదటి చూపులోనే




ఇష్టపడతాడు. ఆమెకు చేరువయ్యే ప్రయత్నంలో ఉండగా, మంగ జీవితానికి సంబంధించి ఒక షాకింగ్ నిజం తెరపైకి వస్తుంది. అసలు ఆ రహస్యాన్ని పెద్దిరెడ్డి ఎందుకు దాచాడు? శ్రీను నేపథ్యం ఏమిటి? మంగతో అతనికి ఉన్న పాత సంబంధం ఏంటి? బళ్లారి ప్రాంతానికి చెందిన వెంకటప్పయ్య (మోహన్ బాబు), లక్ష్మీపతి (అజయ్)ల మధ్య జరిగిన వివాదాలు ఈ కథను ఎలాంటి మలుపులు తిప్పాయి? చివరికి శ్రీను తన ప్రేమను ఎలా గెలుచుకున్నాడు అనేదే ఈ చిత్ర అసలు కథ.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com